నేటి కందం- నేటికి అందం

చాలగ సౌకర్య మొసగి
గ్రాలెడి యారోగ్యము నిడి రంజన సేయన్
మేలుగ జరుపంగ వలయు
నాలీవు దినోత్సవమ్ము నానందముతోన్ !!

(నవంబర్ 26 ప్రపంచ ఆలీవ్ దినం)

-రాధశ్రీ
సెల్:9494481210

నేటి నిజం

తెలుగు దినపత్రిక

2website2:www.netijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

చురక

అందరికీ ఒక న్యాయం
అదానీకి మరో న్యాయం
రగులుతున్న అవినీతి
రాజ్యానికి పెను గాయం
సర్కారు అంటకాగే
సవాలక్ష రంకులు/బొంకులు
పార్లమెంటు సభలో ఇకా
బయటకొచ్చా లింకులు

-వేల్పుల నారాయణ
9440433475

హైదరాబాద్ మంగళవారం 26-11-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:87 పేజీలు:6 వెల: రూ.1/-

వచ్చే నెలలో నింగిలోకి రెండు రాకెట్లు

-రెండు ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపనున్న ఇస్రో
-డిసెంబర్ 4న పీఎస్ఎల్వీ సీ59 ప్రయోగం
-డిసెంబర్ 24న పీఎస్ఎల్వీ సీ60 ప్రయోగం
-పీఎస్ఎల్వీ సీ60 ద్వారా రిశాట్-1బీని నింగిలోకి పంపనున్న ఇస్రో

బెంగళూరు, నవంబర్ 25: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో వరుస విజయాలతో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. వచ్చే నెల ఇస్రో రెండు రాకెట్ ప్రయోగాలను చేపట్టనుంది. డిసెంబర్ 4న పీఎస్ఎల్వీ సీ59, డిసెంబర్ 24న పీఎస్ఎల్వీ సీ60 రాకెట్లను ప్రయోగించడానికి సిద్ధమవుతోంది. శ్రీహరికోట షార్ లోని ప్రయోగ వేదికకు సంబంధించిన మొబైల్ సర్వీస్ టవర్ లో పీఎస్ఎల్వీ సీ59 రాకెట్ అనుసంధానం పనులు జరుగుతున్నాయి. పీఎస్ఎల్వీ ఇంటిగ్రేషన్ బిల్డింగ్ లో పీఎస్ఎల్వీ సీ60 అనుసంధానం పనులు కొనసాగుతున్నాయి.

పీఎస్ఎల్వీ సీ59 రాకెట్ ద్వారా యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ప్రోభా-3 అనే ఉపగ్రహంతో పాటు మరో నాలుగు చిన్నతరహా ఉపగ్రహాలను వాణిజ్యపరంగా ప్రయోగించనున్నారు. డిసెంబర్ 24న జరిగే పీఎస్ఎల్వీ సీ60 ద్వారా రిశాట్-1బీ అనే ఉపగ్రహంతో పాటు మరో నాలుగు వాణిజ్యపరమైన ఉపగ్రహాలను ప్రయోగించబోతున్నారు.

మృత్యువుతో పోరాడి ఓడిన విద్యార్థిని శైలజ

కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 25: కుమ్రం భీం ఆసిఫాబాద్జిల్లాలోని వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్కి గురై గత కొన్ని రోజులుగా నిమ్స్లో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజ సోమవారం మృతి చెందింది. అక్టోబర్ 30న వాంకిడి ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరగగా 64 మంది అస్వస్థతకు గురయ్యారు. వీరిలో ముగ్గురు పరిస్థితి సీరియస్గా ఉండడంతో హైదరాబాద్లోని నిమ్స్లో చేర్పించారు. వీరిలో ఇద్దరు కోలుగా శైలజ పరిస్థితి విషమించడంతో వెంటిలేటర్ పై ఉంచి చికిత్స అందించారు. దాదాపు 20 రోజులుగా చికిత్స పొందిన ఆమె చివరకు మృత్యువాత పడ్డారు. శైలజ మృతితో తల్లిదండ్రులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. కాగా, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే గురుకుల పాఠశాలలు అధ్వాన్నంగా మారి విద్యార్థులు చనిపోతున్నారని అన్ని వర్గాల నుంచి విమర్శలు వెల్లువెత్తున్నాయి.

వంద కోట్ల విరాళం తిరస్కరణ- సీఎం రేవంత్

-నిరాకరిస్తూ లేఖ పంపామన్న రేవంత్
-స్కిల్ వర్సిటీకి ఎన్నో ప్రైవేటు సంస్థలు సాయం చేస్తున్నాయి
-కేసులు మాఫీ, పైరవీల కోసం ఢిల్లీకి వెళ్లడం లేదు
-స్పీకర్ ఓం బిర్లా కూతురు పెళ్లికి వెళ్తున్నాం
-బీఆర్ఎస్ హయాంలోనే అదానీకి ప్రాజెక్టులు కట్టబెట్టారు
-విమర్శలు గుప్పించిన సీఎం రేవంత్రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 25:తెలంగాణలో నూతనంగా ఏర్పాటు చేయనున్న స్కిల్స్ యూనివర్సిటీకీ అదానీ సంస్థలు సీసీఎస్ కింద ఇచ్చిన -100 కోట్ల విరాళం తీసుకోవడం లేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు అదానీ సంస్థలకు లేఖ రాసినట్టు చెప్పారు. జూబ్లీహిల్స్లోని సీఎం నివాసంలో సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. స్కిల్ వర్సిటీకి అన్ని సంస్థలు విరాళాలు ఇచ్చాయని, అలాగే అదానీ సంస్థ కూడా ఇచ్చిందని రేవంత్? చెప్పారు.

అదానీ వ్యవహారంతో తెలంగాణకు సంబంధం లేదు..

అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం నిధులు సేకరించినట్లు ప్రచారం జరుగుతోందని, ఇది అవాస్తవమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. చట్టబద్ధంగా నిర్వహించే టెండర్లలో అందరికీ సమాన అవకాశాలు ఉన్నాయని స్పష్టం చేశారు. అదానీ అంశంపై దేశవ్యాప్తంగా దుమారం రేగుతోందన్నారు. అయితే అదానీ వ్యవహారంతో తెలంగాణకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. తాము కేసులు మాఫీ, పైరవీల కోసం ఢిల్లీకి వెళ్లడం లేదని చెప్పారు. కాగా, స్పీకర్? ఓం బిర్లా కూతురు పెళ్లికి ఢిల్లీ వెళ్తున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ పాలనలోనే అదానీకి అనేక ప్రాజెక్టులు కట్టబెట్టారని విమర్శలు చేశారు.

నేను ఎన్నిసార్లయినా ఢిల్లీ వెళతా

తాను ఎన్ని సార్లయినా ఢిల్లీ వెళతానని, కేసుల మాఫీ కోసం కాళ్లు పట్టుకోవడానికి వెళ్లడం లేదని సీఎం రేవంత్ అన్నారు. తమ ఢిల్లీ పర్యటనపై కొందరు అవాకులు, చివాకులు పేలుతున్నారని మండిపడ్డారు. కేంద్రం వద్ద ఎన్నో ప్రాజెక్టులు పెండింగ్లో ఉన్నాయని గుర్తు చేశారు. కేంద్రమంత్రులను, ప్రధాని మోదీని కలవడానికి వెళుతున్నామని చెప్పారు. ఈ రోజు లోక్సభ స్పీకర్ కుమార్తె పెళ్లి కార్యక్రమంలో పాల్గొనడానికి వెళుతున్నట్టు చెప్పారు. పెట్టుబడులపై బీఆర్ఎస్ విధానం ప్రకటించాలన్నారు. అదానీకి వంగివంగి నమస్కారాలు పెట్టింది మాజీ సీఎం కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. మీడియా సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగానికి 1976 సవరణకు సవాల్ పిటిషన్లు కొట్టివేత

న్యూ డిల్లీ నవంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):రాజ్యాంగం పీఠికలకు 'సోషలిస్ట్', 'సెక్యులర్'. 'సమగ్రత' పదాలు చేరుస్తూ 1976లో రాజ్యాంగానికి చేసిన సవరణను సవాల్ చేస్తూ దాఖలైన రిట్ పిటిషన్లను సుప్రీం కోర్టు సోమవారం గణనీయమైన తీర్పులో కొట్టివేసింది. 1976లో ఇందిరా గాంధీ ప్రభుత్వం ప్రతిపాదించిన 42వ రాజ్యాంగ సవరణ కింద రాజ్యాంగం పీఠికలోకి 'సోషలిస్'?ట, 'సెక్యులర్', 'సమగ్రత' పదాలను చేర్చారు. రాజ్యాంగం పీఠికకు 'సోషలిస్ట్', 'సెక్యులర్' పదాలను చేర్చడాన్ని సవాల్ చేస్తూ రాజ్యసభ మాజీ ఎంపి సుబ్రహ్మణ్యం స్వామి, న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ్ దాఖలు చేసిన రిట్ పిటిషన్లపై తమ తీర్పును ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తి సంజయ్ కుమార్తో కూడిన ధర్మాసనం ఈ నెల 22న రిజర్వ్ చేసింది. ఈ అంశంపై మొదటి పిటిషన్లలో ఒకదానిని న్యాయవాదివిష్ణు శంకర్ జైన్ ద్వారా బలరామ్ సింగ్ అనే వ్యక్తి 2020లో దాఖలు చేశారు. 'రిట్ పిటిషన్లపై మరింతగా చర్చ జరపవలసిన, తీర్పు చెప్పవలసిన అవసరం లేదు. రాజ్యాంగంపై పార్లమెంట్కు గల సవరణ అధికారం పీఠికకూ వర్తిస్తుంది' అని సిజెఐ తీర్పు వెలువరిస్తూ చెప్పారు. ఇన్ని సంవత్సరాల తరువాత ఆ ప్రక్రియను అలా రద్దు చేయజాలరని తీర్పు వివరించిందని సిజెఐ తెలిపారు. రాజ్యాంగాన్ని ఆమోదించిన తేదీ 368 అధికరణం కింద ప్రభుత్వాధికారాన్ని కుదించబోదని, పైగా ఇది సవాల్ కిందకు రాదని బెంచ్ పేర్కొన్నది. పార్లమెంట్కు గల సవరించే అధికారం పీఠికకు కూడా వర్తిస్తుందని బెంచ్ స్పష్టం చేసింది. 'ఇన్ని సంవత్సరాలు గడచిన తరువాత ఇప్పుడు ఈ సమస్యను రేకెత్తించడం ఎందుకు' అని కూడా సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. వివరణాత్మక తీర్పు వెలువడ వలసి ఉంది.

జీహెచ్ఎంసీలో హౌసింగ్ సొసైటీలకు భూ కేటాయింపులు రద్దు చేసిన సుప్రీంకోర్టు

హైదరాబాద్ నవంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: జీహెచ్ఎంసీ పరిధిలో హౌసింగ్ సొసైటీలకు సుప్రీంకోర్టు షాకిచ్చింది. హౌసింగ్ సొసైటీలకు కేటాయించిన భూ కేటాయింపులను రద్దు చేసింది. ఈ మేరకు సీజేఐ జస్టిస్ సంజీవ్ కన్నా నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు వెలువరించింది. ప్రజా ప్రతినిధులు, అధికారులు, జర్నలిస్టు సొసైటీలకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వాలు భూములు కేటాయించిన విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వాలు బుక్ కేటాయింపులు చేయడాన్ని సవాల్ చేస్తూ రావు బీ చెలికాని సుప్రీకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై దేశ అత్యున్నత న్యాయస్థానం తుది తీర్పును వెలువరించింది. కాగా, జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలో సభ్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది సెప్టెంబర్ 8న హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఇండ్ల స్థలాల కేటాయింపు పత్రాలను సీఎం రేవంత్ రెడ్డి అందించారు. అయితే సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో హౌసింగ్ సొసైటీలు పొందిన భూముల విషయమై సందిగ్ధం నెలకొన్నది.

తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్గా పదవీ స్వీకారం చేస్తున్న గద్దర్ కుమార్తె డాక్టర్ గుమ్మడి వెన్నెల. చిత్రంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, డా॥ మామిడి హరికృష్ణ తదితరులు.

తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్గా పదవీ స్వీకారం చేసిన గద్దర్ కుమార్తె డాక్టర్ గుమ్మడి వెన్నెలను అభినందిస్తున్న పిసిసి అధ్యక్షులు మహేశ్కుమార్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు హనుమంతరావు తదితరులు.

రష్యా విమానంలో మంటలు.. ప్రయాణికులు, సిబ్బందికి తప్పిన ముప్పు

న్యూఢిల్లీ, నవంబర్ 25:రష్యా విమానంలో మంటలు చెలరేగాయి. ఈ నేపథ్యంలో అందులోని ప్రయాణికులు, సిబ్బంది భయాందోళన చెందారు. అయితే ఎమర్జెన్సీ డోర్ ద్వారా వారు బయటపడ్డారు. దీంతో వారికి ముప్పు తప్పింది. టర్కీలోని అంటాల్య విమానాశ్రయంలో ఈ సంఘటన జరిగింది. రష్యాలోని అజిముత్ ఎయిర్లైన్స్కు చెందిన సుఖోయ్ సూపర్జెట్ ప్యాసింజర్ విమానం గాలి దుమారానికి ప్రభావితమైంది. దీంతో అంటాల్య విమానాశ్రయంలో ల్యాండింగ్ సందర్భంగా విమానం ఇంజిన్ నుంచి మంటలు చెలరేగాయి.

కాగా, ఆ విమానంలోని 89 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది ఎమర్జెన్సీ డోర్ ద్వారా బయటపడ్డారు. దీంతో వారికి ప్రమాదం తప్పింది. ఫైర్ కంట్రోల్ వాహనాలు ఆ విమానం వద్దకు చేరుకున్నాయి. మంటలను ఆర్పివేశాయి.

మరోవైపు రష్యా ఫెడరల్ ఏవియేషన్ అథారిటీ రోసావియాట్సియా ఈ సంఘటనపై దర్యాప్తు చేపట్టింది. కాగా, విమానంలో మంటలు చెలరేగిన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

అమాయకులను జైల్లో పెట్టారు : బక్కి వెంకటయ్య

కంది, నవంబర్ 25: లగచర్ల ఘటనలో అమాయకులను జైలులో పెట్టారని, కేసులు ఎత్తివేసి బాధితులను వెంటనే విడుదల చేయాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఆయన సంగారెడ్డి జిల్లా కంది జైలులో లగచర్ల బాధితులను పరామర్శించారు. ఘటనకు సంబంధించి బాధితులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం బక్కి వెంకటయ్య మీడియాతో మాట్లాడారు.

వికారాబాద్ జిల్లాలోని లగచర్ల ఘటనపై సీఎం రేవంత్రెడ్డికి గ్రౌండ్ లెవల్ రిపోర్టు ఇస్తామని చెప్పారు. లగచర్ల, రొటిబండ తండాలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ బృందం పర్యటించిందని, ఇప్పటికీ గ్రామస్తులు భయాందోళనలో ఉన్నారన్నారు. కలెక్టర్పై దాడి ఘటన దురదృష్టకరమని, కానీ అమాయ కులను జైల్లో పెట్టడం బాధాకరమ న్నారు. లగచర్ల ఘటనలో పోలీసులు కర్కశంగా వ్యవహరించారని, అర్ధరాత్రి ఇండ్లల్లోకి చొరబడి దాడులు చేసి అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. బాధితులకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ అండగా ఉంటుందని, వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు.

ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి స్టేషన్ బెయిల్ సరికాదని, ఇది ఎస్సీ, ఎస్టీ యాక్టుకు విరుద్ధమన్నారు. అట్రాసిటీ కేసులపై స్టేషన్ బెయిల్ ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ అధికారులను కలిసి విన్నవించినట్లు తెలిపారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు జగన్, దుర్గాప్రసాద్, ఎస్సీ,ఎస్టీ కమిషన్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

అదానీ రూ.100కోట్ల చెక్ ను ఎవరికివాపస్ చేశారు

బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు డిమాండ్

హైదరాబాద్ నవంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్)అదానీ దగ్గర తీసుకున్న రూ.100కోట్ల చెక్ ను ఎవరికి భయపడి చెక్ వాపస్ చేశారో సిఎం రేవంత్ రెడ్డి సమాదానం చెప్పాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు డిమాండ్ చేసారు.సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ఈమధ్య కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు సోయి లేకుండా, ఎజెండా లేకుండా కేవలం హెడ్లైన్స్ కోసం మాట్లాడుతున్నారు.రేవంత్ రెడ్డి తనపదవికి దిగజారి రోజుకోమాట మాట్లాడుతున్నారని,.ఈరోజు ఢిల్లీ పర్యటనకు వెళ్లేముందు ఇష్టానుసారంగా మాట్లాడిండు. ఎందుకంటే రేవంత్ రెడ్డి మీద రాహుల్ గాంధీ గరంగరం ఉన్నడు.అదానీ దగ్గర తీసుకున్న రూ.100కోట్ల చెక్ ను వాపస్ ఇస్తున్న అని చెప్పిండు. ఎవరికి భయపడి చెక్ వాపస్ చేశారో రేవంత్ రెడ్డి చెప్పాలన్నారు..అగ్రిమెంట్ చేసుకున్నప్పుడు రాహుల్ గాంధీకి ఎందుకు భయపడలేదు. చెక్ వాపస్ ఇవ్వకపోతే రాహుల్ గాంధీ అపాయింట్మెంట్ ఇవ్వనని చెప్పాడా..?అదానీ, మోదీ గారి మీద కాంగ్రెస్ సోకాల్డ్ నాయకులు రకరకాల మాటలు మాట్లాడుతున్నారు.చట్టానికి ఎవరూ కూడా చుట్టాలుకారని భారతీయ జనతా పార్టీ స్పష్టంగా చెప్తోంది. దోషులెవరైనా చట్టప్రకారం శిక్షపడుతది.వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నత్యం కేసును ఎవరైనా ఆపగలిగారా.? యూపీఏ ప్రభుత్వంలో సహారా కేసులో సుబ్రతా రాయ్ కి శిక్ష పడకుండా ఎవరైనా ఆపగలిగారా..? చట్టం ముందు దోషులుగా తేల్చలేదా..? కాంగ్రెస్ నాయకులు చట్టం గురించి తెలియకుండ మాట్లాడుతున్నారా..?రూ.12వేల కోట్ల ప్రాజెక్టును కూడా రద్దు చేస్తున్నారా రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు..మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం ముచ్చర్ల ఫార్మాసిటీని రద్దు చేస్తున్నారా..? ఫార్మాసిటీని రద్దు చేయకపోతే నాపేరు రేవంత్ రెడ్డే కాదని అసెంబ్లీ ఎన్నికల సమయంలో చెప్పినవ్.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి లగచర్ల ఘటన పైన సీపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశిర రావు గారితో, సీపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గారిని మీడియాతో మాట్లాడించే పరిస్థితి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, పీసీసీ ప్రెసిడెంట్ ఎక్కడికి పోయిండ్రు.గచర్లలో ఫార్మా కంపెనీ కాదు...ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తున్నామని మళ్లీ మాట మార్చిండు. బాధ్యతారాహిత్యంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడు.రాష్ట్రంలో పోలీసులే ధర్నాలు చేయాల్సిన పరిస్థితి వచ్చింది. అవన్నీ మరచిపోయి మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ గారి విదేశీ పర్యటనల మీద ఇష్టానుసారంగా మాట్లాడిండు.మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ 16స్థానాలకే పరిమితమైంది. ఒక జాతీయపార్టీ తోకపార్టీగా మారిపోయింది.ఒవైసీ బ్రదర్స్ ని బ్రతిమిలాడుకొని నాందేడ్ పార్లమెంటు సీటు గెలిచిండ్రు. మహారాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని బట్టలో చెప్పులుకట్టి కొట్టిర్రు.ఇకనైనా రేవంత్ రెడ్డి బుద్ధి తెచ్చుకొని రాష్ట్ర ప్రజలకు మంచి చేయండి. దొంగమాటలను నమ్మే స్థితిలో ప్రజలు లేరు. ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకోవడానికి ఎవరూ సిద్ధంగా లేరని హెచ్చరిక పలికారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మహారాష్ట్రలో పట్టిన గతే పట్టిస్తమని కాచం హెచ్చరించారు.





"అముల్ ఉత్పత్తుల" సృష్టికర్త డా: వర్గీస్ కురియన్

(26 నవంబర్ "జాతీయ క్షీర దినోత్సవం" సందర్భంగా)

అందాల పాపను చూసి "అముల్ బేబీ" అని ముద్దుగా పిలవడం మనకు అలవాటు. అముల్ బ్రాండ్ అంటే తెలియని భారతీయులు ఉండరు. అంతటి మహత్తర అముల్ సృష్టికర్త వర్గీస్ కురియన్‌ను గుర్తు చేసుకోవడం మన కనీస కర్తవ్యం. భారత శ్వేత విప్లవ పితామహుడు (ఫాదర్ ఆఫ్ వైట్ రెవొల్యూషన్) డా: వర్గీస్ కురియన్ జన్మదినం 26 నవంబర్ రోజున ప్రతి ఏట దేశవ్యాప్తంగా "జాతీయ క్షీర దినోత్సవం లేదా నేషనల్ మిల్క్ డే" పాటించుట ఆనవాయితీగా మారింది. పాలు, పాల ఉత్పత్తుల్లో పోషక విలువలు, నిత్యం పాలు తాగడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, పాల ఉత్పత్తులను పెంచే మార్గాలు, పాడి పరిశ్రమల లాభసాటి నిర్వహణ, పాల ఉత్పత్తిదారులను కొనియాడడం, పాడి పరిశ్రమను వ్యవసాయ అనుబంధ పరిశ్రమగా రైతులకు పరిచయం చేయడం లాంటి ప్రధాన అంశాలను ప్రచారం చేయడమే లక్ష్యంగా జాతీయ క్షీర దినం వేదికలను వినియోగిస్తారు.

'అముల్ డైరీ' సృష్టికర్త డా: వర్గీస్ కురియన్:

భారత్‌లో శ్వేత విప్లవానికి నాంది పలికిన డా: వర్గీస్ కురియన్ కృషితో నేడు పాల ఉత్పత్తుల్లో మన దేశాన్ని అగ్ర స్థానంలో నిలిచింది. కోట్ల పేద రైతుల కుటుంబాల దృష్టిని పాడి పరిశ్రమ వైపుకు మరల్చి, వారి కుటుంబాల్లో/జీవితాల్లో వెలుగులు నింపి, పాల ఉత్పత్తులను ప్రజలకు చేరువ చేసి, భారతీయుల ఆరోగ్యాలను కాపాడిన మహోన్నతుడిగా కురియన్ సేవలను కొనియాడాల్సిందే. కురియన్ దూరదృష్టి, దార్శనికత ఫలితంగా "నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు" ఏర్పడడం, దాని వ్యవస్థాపక చైర్మన్‌గానే కాకుండా గుజరాత్‌లో "కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్(అముల్ డైరీ)" స్థాపన, "ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్" స్థాపన, "అల్లహాబాదు సెంట్రల్ యూనివర్సిటీ" విసీగా పని చేయడం లాంటి అమూల్య సేవలతో తన జీవితాన్ని ఆసాంతం దేశాభివృద్ధికి అంకితం చేశారు. తను చూపిన సహకార పాల ఉత్పత్తుల ఉద్యమం ప్రపంచ దేశాలకు, ముఖ్యంగా అల్పాదాయ దేశాలకు కూడా దారి దీపంగా మారడం హర్షదాయకం.

కోజికోడ్ నుంచి అముల్ దాకా ప్రస్థానం:

దార్శనికుడు, విలక్షణ ఆలోచనాపరుడు, సామాజిక ఔత్సాహికవేత్త, పేదల పక్షపాతి, నిరంతర శ్రామికుడు, మేధావి అయిన వర్గీస్ కురియన్ 26 నవంబర్ 1921న కోజికోడ్, కేరళలో జన్మించారు. అకుంఠిత దీక్షతో సహకార పాల ఉత్పత్తి సంఘాన్ని ఏర్పాటు చేసి, 1946లో అముల్ డైరీ రూపంలో ప్రపంచంలోనే అతి పెద్ద పాల సహకార సంఘాన్ని స్థాపించిన మహానుభావుడు కురియన్. ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తి చేసిన కురియన్ కృషితో పాల ఉత్పత్తిదారులు ఊపిరి పీల్చుకోవడం, పాల ఉత్పత్తులతో తమ జీవన ప్రమాణాలను మెరుగు పరుచుకోవడం, పాడి పరిశ్రమను లాభాల బాటన నడిపించడం, మధ్యవర్తుల ఆగడాలను అరికట్టడం, మార్కెటింగ్ సౌకర్యాలు పెంచడం, పాడి రైతులకు దిశ నిర్దేశనం చేయడం లాంటి సత్కార్యాలను సుసాధ్యం చేసిన కురియన్ సేవలు మరువలేనివి. కురియన్ కృషితో ప్రపంచంలోనే అతి పెద్ద "ఆపరేషన్ ఫ్లడ్" కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. కురియన్ చొరవతో దాదాపు 30 సంస్థలు ఏర్పడడం, వాటిని రైతులు/శ్రామిక వర్గాలు నడపడం జరుగుతోంది. అముల్ బ్రాండ్ విజయవంతం కావడంలో వర్గీస్ సేవలే ప్రధానం. కురియన్ కృషిని గుర్తించిన పౌర సమాజం ఆయనకు పద్మశ్రీ, పద్మభూషన్, పద్మ విభూషన్, రామన్‌మెగసెసె, కృషి రత్న, వరల్డ్ ఉడ్ ప్రైజ్ లాంటి పురస్కారాలను అందజేశాయి.

జాతీయ క్షీర దినోత్సవ వేడుకలు:

జాతీయ క్షీర దినోత్సవం వేదికగా కురియన్ అమూల్య సేవలను గుర్తు చేసుకుంటూ వారు చూపిన బాటలో నడిచే ప్రయత్నాలను చేయడం, సదస్సుల నిర్వహణ, పాడి రైతులకు శిక్షణలు, పాలలో ఉన్న పోషక విలువలను ఏకరువు పెట్టడం, పౌర సమాజ ఆరోగ్య పరిరక్షణలో పాడి రైతుల పాత్రను శ్లాఘించడం, పాల సరఫరా శృంఖలాలను పటిష్ట పరచడం, డైరీ పరిశ్రమలను నెలకొల్పడం, విద్యాలయాల్లో యువత/పిల్లలకు పోటీలను నిర్వహించడం, పాల ఉత్పత్తిలో ప్రగతి సాధించిన రైతులను ప్రస్తుతించడం లాంటి పలు అంశాలను చర్చించడం జరుగుతుంది.

తల్లి ముర్రు పాలే ఏకైక అమృతాహారంగా మన జీవితాలు ప్రారంభమై, తొలి ఒకటి లేదా రెండేళ్లు రొమ్ము పాలును ప్రధాన పోషకాహారంగా తీసుకొని ఎదిగిన మనిషికి పాల ప్రాధాన్యాన్ని విడమర్చి చెప్పాల్సిన పని లేదు. పాల ఉత్పత్తిదారుల ఆరాధ్య దైవంగా నిలిచిన వర్గీస్ కురియన్ చూపిన దారిలో నడుస్తూ, కుటుంబాల ఆదాయాలను/ఆరోగ్యాలను/సుఖసంతోషాలను పెంచుకుంటూ పాడి పరిశ్రమను అనుబంధ ఆదాయ వనరుగా మార్చుకుంటూ దేశ పౌరుల ముంగిట పాలు, పాల ఉత్పత్తులను అందుబాటులో ఉంచుదాం, మానవాళి ఆయురారోగ్య శ్రేయస్సుకు క్షీరాన్ని పునాదిగా మార్చుదాం.

– డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

'సహకార్ సే సమృద్ధి' అన్న కేంద్ర ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా కార్యక్రమం

న్యూఢిల్లీ, నవంబర్ 25:ఐసీఏ అంతర్జాతీయ సహకార సదస్సు-2024తోపాటు ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025ను న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ సోమవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ప్రారంభించనున్నారు.

ఐసీఏ అంతర్జాతీయ సహకార సదస్సు, ఐసీఏ సాధారణ సమావేశాలను అంతర్జాతీయ సహకార కూటమి (ఐసీఏ) 130 ఏళ్ల సుదీర్ఘ చరిత్రలో తొలిసారి భారత్ లో నిర్వహిస్తున్నారు. అంతర్జాతీయ సహకార ఉద్యమంలో అది ప్రధాన సంస్థ. ఐసీఏ, కేంద్ర ప్రభుత్వం, భారతీయ సహకార సంస్థలైన అమూల్, క్రిభ్ కో సహకారంతో రైతులు, ఎరువుల సహకార సంస్థ (ఐఎఫ్ఎఫ్ సీవో) నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ సదస్సు నవంబరు 25 నుంచి 30 వరకు జరుగుతుంది.

'సహకార సంఘాలు అందరి శ్రేయస్సునిస్తాయి' అన్నది సదస్సు ఇతివృత్తం. 'సహకార్ సే సమృద్ధి' అన్న భారత ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా దీనిని రూపొందించారు. చర్చలు, నిపుణుల సదస్సులు, కార్యశాలలు, ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో ప్రపంచవ్యాప్తంగా సహకార సంఘాలు ఎదుర్కొంటున్న సవాళ్ల పరిష్కారం, అవకాశాల వివరాలు మొదలైనవి ఈ కార్యక్రమంలో ఉంటాయి. ముఖ్యంగా పేదరిక నిర్మూలన, లింగ సమానత్వం, సుస్థిర ఆర్థిక వృద్ధి వంటి అంశాలను చర్చిస్తారు.

ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ సహకార సంఘాల సంవత్సరం 2025ను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. 'సహకార సంఘాలు మెరుగైన ప్రపంచాన్ని నిర్మిస్తాయి' అన్న ఇతివృత్తంపై ఇది ప్రధానంగా దృష్టి పెడుతుంది. సామాజిక సమ్మిళితత్వం, ఆర్థిక సాధికారత, సుస్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడంలో సహకార సంఘాల పరివర్తనాత్మక పాత్రకు ఇవి ప్రాధాన్యం ఇస్తాయి. ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సహకార సంస్థలను సుస్థిరాభివృద్ధికి కీలకంగా పరిగణిస్తాయి. ముఖ్యంగా అసమానతలను తగ్గించడంలో, గౌరవంతో కూడిన పనిని ప్రోత్సహించడంలో, పేదరిక నిర్మూలనలో ఇవి కీలకంగా వ్యవహరిస్తాయి. ప్రపంచం ఎదుర్కొంటున్న అత్యంత తీవ్రమైన సవాళ్లను పరిష్కరించడంలో సహకార సంస్థల శక్తిని చాటే లక్ష్యంతో అంతర్జాతీయ కార్యక్రమంగా 2025 సంవత్సరం నిలవనుంది.

సహకార ఉద్యమంపై భారతదేశ నిబద్ధతకు ప్రతీకగా ఒక స్మారక పోస్టల్ స్టాంప్‌ను కూడా ప్రధాని ఆవిష్కరిస్తారు. స్టాంపులో ఉండే కమలం శాంతి, శక్తి, పునరుజ్జీవనం, వృద్ధికి సంకేతంగా.. సహకార విలువలైన సుస్థిరత, సామాజిక అభివృద్ధిని ప్రతిబింబిస్తుంది. కమలంలోని ఐదు రేకులు ప్రకృతిలోని ఐదు అంశాలను సూచిస్తాయి (పంచతత్వం). పర్యావరణ, సామాజిక, ఆర్థిక సుస్థిరతకు అవి ప్రతీకలు. వ్యవసాయంలో ఆధునిక సాంకేతికత పాత్రను సూచించేలా డ్రోన్‌తో వ్యవసాయం, పాడిపరిశ్రమ, మత్స్య పరిశ్రమ, వినియోగదారుల సహకార సంఘాలు, గృహనిర్మాణం వంటి రంగాలను కూడా ఈ నమూనాలో పొందుపరిచారు.

భూటాన్ ప్రధానమంత్రి శ్రీ దాషో షెరింగ్ టొబ్గే, ఫిజి ఉప ప్రధానమంత్రి శ్రీ మనోవా కామికమికా, 100కు పైగా దేశాల నుంచి 3,000కు పైగా ప్రతినిధులు కూడా పాల్గొంటారు.

డేటా సేకరణ దశలో స్థిరత్వాన్ని నిర్ధారించడానికి కంప్యూటర్ అసిస్టెడ్ పర్సనల్ ఇంటర్వ్యూ

న్యూఢిల్లీ, నవంబర్ 25:MoSPI ఆధ్వర్యంలోని నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ అఖిల భారత ప్రాతిపదికన వివిధ సామాజిక-ఆర్థిక విషయాలపై పెద్ద ఎత్తున నమూనా సర్వేలను నిర్వహించడానికి బాధ్యత వహిస్తుంది. ఈ సర్వేలు గణన యొక్క ప్రాథమిక యూనిట్ గృహంగా ఉన్న గృహ ఆధారిత సర్వేలు లేదా గణన యొక్క ప్రాథమిక యూనిట్ ఒక సంస్థ అయిన ఎంటర్‌ప్రైజ్ ఆధారిత సర్వేలు. ఈ సర్వేలు వివిధ నిపుణుల బృందాలు మరియు కమిటీల సిఫార్సుల ఆధారంగా వివిధ వాటాదారుల మంత్రిత్వ శాఖలు మరియు విభాగాల అవసరాలను తీర్చడానికి రూపొందించబడ్డాయి. గృహ సర్వేలు ప్రాథమికంగా అందుబాటులో లేని సమాచారాన్ని అడ్మినిస్ట్రేటివ్ రికార్డుల ద్వారా లేదా డొమైన్-నిర్దిష్ట మంత్రిత్వ శాఖలు లేదా విభాగాల ద్వారా నిర్వహించే సర్వేల ద్వారా సేకరిస్తాయి.

డేటా సేకరణ దశలో స్థిరత్వాన్ని నిర్ధారించడానికి కంప్యూటర్ అసిస్టెడ్ పర్సనల్ ఇంటర్వ్యూ (అంఖఎ) లేదా అంతర్నిర్మిత ధ్రువీకరణ విధానంతో వెబ్ ఆధారిత అప్లికేషన్‌ని ఉపయోగించి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లో సర్వేలు నిర్వహించబడుతున్నాయి. సేకరించిన డేటా అస్థిరతను గుర్తించడానికి పర్యవేక్షక స్థాయి అధికారులచే క్షుణ్ణంగా పరిశీలించబడుతుంది, ఏవైనా మరియు అవసరమైన వివరణలు పొందినట్లయితే/దిద్దుబాట్లు పొందుంరచబడి ఉంటాయి. సర్వే ప్రక్రియ యొక్క పర్యవేక్షణ కూడా డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ద్వారా సాధించబడుతుంది. ఏదైనా సర్వే ప్రారంభించే ముందు, క్షేత్రస్థాయి అధికారులకు సర్వే సాధనాలతోపాటు అంఖఎ వినియోగంపై విస్తృతమైన శిక్షణ అందించబడుతుంది. సర్వే సందర్భంగా క్షేత్రస్థాయి అధికారులు లేవనెత్తిన ప్రశ్నలపై కూడా ఎప్పటికప్పుడు స్పష్టత ఇస్తారు. ఇంకా, సంభావిత ప్రశ్నలను పరిష్కరించడానికి మరియు సర్వే డేటా నాణ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి డేటా నాణ్యత వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించబడతాయి. అదనంగా, డేటా నాణ్యతను మెరుగుపంచడానికి సర్వే సాధనాలు క్రమానుగతంగా మెరుగుపరచబడతాయి. ఏదైనా కొత్త సర్వేను చేపట్టే ముందు, సర్వేల నుండి రూపొందించాల్సిన సూచికలు ఏదైనా ఇతర ప్రభుత్వ సర్వే/అడ్మినిస్ట్రేటివ్ డేటా మూలాధాల నుండి అందుబాటులో ఉన్నాయో లేదో, సర్వేల డూప్లికేషన్ సంభావ్యతను తోసిపుచ్చడానికి విస్తృతంగా ధృవీకరించబడింది. అలాగే, పని, కృషి మొదలైన వాటి నకిలీలను నివారించడానికి సంబంధిత మంత్రిత్వ శాఖలు మరియు విభాగాలతో సంప్రదింపులు జరుగుతాయి.డేటా వినియోగదారులతో రెగ్యులర్ డైలాగ్‌లు నిర్వహించబడతాయి, తద్వారా మంత్రిత్వ శాఖలు/విభాగాలు అదనపు డేటా కవరేజ్ మరియు బహిర్గతం అవసరాలపై వారి అభిప్రాయాన్ని పొందుపరచగలవు. దీన్ని సులభతరం చేయడానికి, ఓనీూఖఎ మాదిరి సర్వేల ఫలితాలను విడుదల చేసిన తర్వాత డేటా యూజర్ కాన్ఫరెన్స్‌లను నిర్వహిస్తుంది, వాటాదారులను నిమగ్నం చేయడం మరియు సర్వే ఫలితాలపై అవగాహన పెంచడం, డేటా యాక్సెస్, ఇంటర్‌ప్రెటేషన్, యూజర్ ఆందోళనలు మరియు సర్వే మెథడాలజీపై దృష్టి సారిస్తుంది. ఇంకా, సర్వే ఫలితాల పారదర్శకతను నిర్ధారించ డానికి, దేశం యొక్క డేటాను బాగా అర్థం చేసుకోవడానికి, విశ్లేషించడానికి మరియు అన్వేషించడానికి వివిధ పరిశోధకులు, విధాన నిర్ణేతలు మొదలైన వారి యాక్సెస్ కోసం సర్వేల యూనిట్ స్థాయి డేటా కూడా ఓనీూఖఎ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచబడింది.

కలెక్టరేట్ లోని సీపీఓ కార్యాలయంలో అగ్నిప్రమాదం

-సందర్శిస్తున్న కలెక్టర్ క్రాంతి వల్లూరు

-అగ్ని ప్రమాదంపై విచారణకు పోలీసులను ఆదేశించిన కలెక్టర్

-కలెక్టరేట్ లోని అన్ని శాఖల కార్యాలయాలలో ఫైర్ సేఫ్టీ పరికరాలను తనిఖీ చేయాలని ఆదేశం

సంగారెడ్డి, నవంబర్ 25 : సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లోని మొదటి అంతస్తులో ఉన్న సీపీఓ కార్యాలయంలో సోమవారం ఉదయం అగ్ని ప్రమాదం జరిగింది. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అగ్నిప్రమాదం జరిగిన సీపీఓ కార్యాలయాన్ని సోమవారం పరిశీలించారు. అగ్ని ప్రమాదం వివరాలను సంబంధిత శాఖ ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు చెప్పిన వివరాల ప్రకారం షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు వివరించారు. అయితే ప్రమాదం కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సంఘటనా స్థలానికి చేరుకుని అక్కడి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ ఈ అగ్ని ప్రమాదం ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని పోలీస్ శాఖను ఆదేశించారు. ఘటనలో జరిగిన నష్టాన్ని అంచనా వేసి, అవసరమైన చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఘటనకు సంబంధించి అందుబాటులో ఉన్న అన్ని ఆధారాలను సేకరించి, ప్రమాదం వెనుక ఉన్న కారణాలను ఖచ్చితంగా నిర్ధారించాలని పోలీసులకు సూచించారు.

ఈ అగ్ని ప్రమాదం తర్వాత, కలెక్టర్ క్రాంతి వల్లూరు కలెక్టరేట్ లోని అన్ని కార్యాలయాల భద్రతా ప్రమాణాలను పునఃసమీక్షించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల కార్యాలయాల్లో ఉన్న ఫైర్ సేఫ్టీ పరికరాలు సరిగా పనిచేస్తున్నాయా లేదా అనేది పరిశీలించాలని, ఇలాంటి సంఘటనలు కలెక్టరేట్ లో పునరావృతం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఎస్సీ ఎస్టీలకు సౌర విద్యుత్ - చంద్రబాబు



అమరావతి, నవంబర్ 25: పేద షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల లబ్దిదారులకు సౌర విద్యుత్తు అందించడానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్లు, ఐటిడి ఏ పి ఓలు, గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు, ఎపి ఇపిడిసి ఎల్ అధికారులతో అమరావతి నుండి సోమవారం సోలార్ విద్యుత్తు సౌకర్యం, రాయితీలు పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా సీ ఎం మాట్లాడుతూ 200 యూనిట్లు లోపు వినియోగిస్తున్న లబ్దిదారులకు ఉచితంగా విద్యుత్తును అందిస్తున్నామన్నారు. సౌర విద్యుత్తు ఏర్పాటు చేసుకోవడానికి ఆసక్తి చూపించే లబ్దిదారులకు రాయితీలు అందిస్తామన్నారు. లబ్దిదారులకు ఇంటి పైకప్పుపై సోలార్ ప్లేటులు ఏర్పాటు చేయడానికి అవసరమైన స్థలం ఉండాలన్నారు. 1 కిలో వాట్ సౌర విద్యుత్తు ఏర్పాటు చేయడానికి రూ. 50 వేలు ఖర్చవుతుందని రూ. 30 రాయితీ అందిస్తామని రూ. 20 వేలు చెల్లించాలని అన్నారు. 2 కిలో వాట్ల సోలార్ కు రూ. 60 వేలు రాయితీ, రూ. 40 వేలు లబ్దిదారుని వాటాగా చెల్లించవలసి ఉంటుందన్నారు. 3 కిలో వాట్ల పై బడిన సోలార్ విద్యుత్తు ఏర్పాటు చేసుకునే వారికి రూ. 78 రాయితీ ఇస్తామని రూ. 1లక్ష 45 వేలు లబ్దిదారుడు చెల్లించాలన్నారు.

ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్, ఐటిడిఏ పి ఓ వి. అభిషేక్, ఎపి ఇపిడి సి ఎల్ ఎస్. ఇ. జి. ఎన్. ప్రసాద్, డి. ఇ. ఇ డి. భాస్కర రావు తదితరులు పాల్గొన్నారు

బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ చిరునామాలు విశ్వసనీయమైన, సరసమైన వైద్య సహాయక సాంకేతికత అవసరం

న్యూఢిల్లీ, నవంబర్ 25:బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (ఃమో), భారతదేశ జాతీయ ప్రమాణాల సంస్థ విశ్వసనీయ మరియు సరసమైన వైద్య సహాయక సాంకేతికత కోసం పెరుగుతున్న అవసరాన్ని పరిష్కరిస్తోంది. బ్యూరో చికిత్సా పాదరక్షలు, పోర్టబుల్ ర్యాంప్‌లు, బ్రెయిలీ డిస్‌ప్లేలు మరియు ఫాల్ డిటెక్టర్‌ల వంటి వినూత్న ఉత్పత్తుల కోసం ప్రమాణాలను అభివృద్ధి చేస్తోంది, ఇవి వైకల్యాలున్న వ్యక్తులకు మద్దతునిస్తాయి మరియు వారి జీవన నాణ్యతను మెరుగుపరుస్తాయి.

నేషనల్ మెడికల్ డివైస్ పాలసీ, 2023కి అనుగుణంగా, ఃమో 214 క్లిష్టమైన వైద్య పరికరాల కోసం ప్రమాణాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తోంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ (డిఓపి)తో సంప్రదించి వీటిని గుర్తించారు. ఇందులో సెప్టల్ క్లోజర్ పరికరాలు, ప్లాస్మా స్టెరిలైజర్లు మరియు ఫోటోథెరపీ మెషీన్లు ఉన్నాయి. డిసెంబరు 2025 నాటికి దశలవారీగా పూర్తి చేయడానికి చొరవ సెట్ చేయబడింది.

బ్యూరో పటిష్టమైన వైద్య పరికరం మరియు సేవా ప్రమాణాలను అభివృద్ధి చేయడం ద్వారా ఆరోగ్య సంరక్షణ నాణ్యత, భద్రత మరియు విశ్వసనీయతలో మెరుగుదలలను కూడా చేస్తోంది. మెడికల్ డివైస్ రూల్స్, 2017 మరియు నేషనల్ మెడికల్ డివైస్ పాలసీ, 2023తో సమలేఖనం చేయడం ద్వారా, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిచ్చే పటిష్టమైన నియంత్రణ ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేయడంలో BISకీలక పాత్ర పోషిస్తోంది. ఈ రంగంలోని BIS ప్రమాణాలు భారతీయ వైద్య పరికరాలు సురక్షితమైనవి, ప్రభావవంతమైనవి మరియు ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వాన్ని కలిగి ఉన్నాయని నిర్ధారిస్తాయి.

జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తా.. కలెక్టర్ డా.జి.లక్ష్మీశ

అమరావతి, నవంబర్ 25:అత్యంత కీలకమైన ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించడం చాలా ఆనందంగా ఉందని.. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషిచేస్తానని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం డా. జి.లక్ష్మీశ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించి, కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్‌కు వేద పండితులు ఆశీర్వచనం అందించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ? ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్‌గా అవకాశమిచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాకు గతంలో కలెక్టర్లుగా పనిచేసిన వారి బాటలో నడుస్తూ, ప్రజాప్రతినిధుల సహకారంతో, అధికారుల సమన్వయంతో జిల్లాను అన్ని విధాలా ప్రగతి దిశగా నడిపించేందుకు కృషిచేస్తానని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా, ప్రణాళికాయుతంగా పనిచేస్తూ, సంక్షేమ, అభివృద్ధి పథకాలు, కార్యక్రమాల అమల్లో జిల్లా ముందు వరుసలో నిలిచేలా కృషిచేయనున్నట్లు వెల్లడించారు. కలెక్టర్ లక్ష్మీశకు జాయింట్ కలెక్టర్ డా.నిధి మీనా, అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, డీఆర్‌వో ఎం.లక్ష్మి నరసింహం, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, కలెక్టరేట్ ఏవో ఎస్.శ్రీనివాసరెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

జాతీయ గోపాల్ రత్న అవార్డులను ప్రదానం చేయనున్న కేంద్ర మంత్రి శ్రీ రాజీవ్ రంజన్ సింగ్

న్యూఢిల్లీ, నవంబర్ 25:ఫిషరీస్, పశుసంవర్ధక మరియు పాడిపరిశ్రమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని పశుసంవర్ధక మరియు పాడిపరిశ్రమ శాఖ నవంబర్ 26, 2024న న్యూఢిల్లీలోని మానేక్షా సెంటర్‌లో "జాతీయ పాల దినోత్సవం"ని జరుపుకుంటోంది. ఈ కార్యక్రమం డా. వర్గీస్ కురియన్ 103వ జయంతిని పురస్కరించుకుని, "భారతదేశంలో శ్వేత విప్లవ పితామహుడు" అని ప్రేమగా గుర్తుచేసుకుంటారు మరియు భారతదేశ ఆర్థిక వ్యవస్థ మరియు పోషకాహార భద్రతకు పాడిపరిశ్రమ రంగం యొక్క కీలకమైన సహకారాన్ని హైలైట్ చేస్తుంది. ఈ వేడుకకు కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లలన్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు, అలాగే మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ శాఖల రాష్ట్ర మంత్రులు ప్రొఫెసర్ ఎస్.పి.సింగ్ బఘెల్ మరియు శ్రీ జార్జ్ కురియన్ మరియు అనేక ఇతర ప్రముఖులు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీ రాజీవ్ రంజన్ సింగ్ ప్రతిష్టాత్మక జాతీయ గోపాల్ రత్న అవార్డులను (పశుసంపద మరియు పాడిపరిశ్రమ రంగంలో అత్యున్నత జాతీయ అవార్డులలో ఒకటి) దేశవాళీ పశువులు/గేదెల పెంపకంలో ఉత్తమ పాడి రైతు, ఉత్తమ కృత్రిమ గర్భధారణ అనే 3 విభాగాల్లో ప్రదానం చేస్తారు. సాంకేతిక నిపుణుడు, మరియు ఉత్తమ డెయిరీ కోఆపరేటివ్ సొసైటీ / మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ/ డైరీ ఫార్మర్ ప్రొడ్యూసర్ దేశవ్యాప్తంగా ఉన్న సంస్థ. ప్రతి విభాగంలో కొత్తగా జోడించబడిన ప్రత్యేక అవార్డు కూడా ఈశాన్య ప్రాంతం నుండి విజేతలకు అందించబడుతుంది. ఈవెంట్ సందర్భంగా కొంతమంది అవార్డు గ్రహీతలు తమ అనుభవాలను కూడా పంచుకుంటారు, ఈ రంగంలో వారు అవలంబించిన ఉత్తమ పద్ధతులు, ఆవిష్కరణలు మరియు స్థిరమైన విధానాలపై విలువైన అంతర్దృష్టులను అందిస్తారు.

ఈ ఈవెంట్‌లో రెండు ముఖ్యమైన ప్రచురణలు కూడా ప్రారంభవవుతాయి. మొదటిది బేసిక్ యానిమల్ హస్బెండరీ స్టాటిస్టిక్స్ -2024, ఇది డేటా ఆధారిత విధాన రూపకల్పనకు మద్దతుగా పశువుల మరియు పాడి పరిశ్రమల పోకడలపై కీలకమైన అంతర్దృష్టులను అందిస్తుంది. రెండవది ఎలైట్ ఆవుల గుర్తింపుపై మాన్యువల్, ఇది ఎలైట్ డైరీ యానివల్స్‌తో కూడిన జాతీయ మిల్చ్ మందను రూపొందించడానికి రూపొందించబడింది. అదే, సాక్ష్యం- ఆధారిత నిర్ణయం తీసుకోవడం మరియు పశు సంవర్ధక రంగంలో సాంకేతిక పురోగతిపై ప్రభుత్వ దృష్టిని నొక్కి చెబుతుంది.

బజాజ్ ఆటో సహకారంతో ప్రముఖ డెయిరీ కో-ఆపరేటివ్ అమూల్ నిర్వహించిన ఆల్ ఇండియా మోటార్ ర్యాలీ ముగింపు వేడుకలో ప్రత్యేక హైలైట్, దీనిని గతంలో కేంద్ర హోం వ్యవహారాలు మరియు సహకార మంత్రి శ్రీ అమిత్ షా జెండా ఊపి ప్రారంభించారు. 19 నవంబర్ 2024 గుజరాత్‌లోని సబర్‌కాంత జిల్లాలోని హిమ్మత్‌నగర్ నుండి. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే ర్యాలీ బృందాలు చివరి విడతగా న్యూ ఢిల్లీలోని ధౌలా కువాన్‌లో సమావేశమవుతాయి మరియు చివరకు మానేక్షా సెంటర్‌కు చేరుకుంటాయి, అక్కడ వారిని కేంద్ర మంత్రి శ్రీ రాజీవ్ రంజన్ సింగ్ స్వీకరిస్తారు. ఈ ఈవెంట్ రెండు ఆలోచనలను రేకెత్తించే ప్యానెల్ చర్చలను కూడా నిర్వహిస్తుంది. "ఉమెన్ లీడ్ లైవ్‌స్టాక్ అండ్ డెయిరీ సెక్టార్" అనే మొదటి శీర్షిక పశు సంవర్ధక మరియు పాడి పరిశ్రమలో మహిళల పరివర్తనాత్మక పాత్రను అన్వేషిస్తుంది, లింగ సమ్మేళనం మరియు సాధికారతను నొక్కి చెబుతుంది. "స్థానిక వెటర్నరీ సపోర్టు ద్వారా రైతులకు సాధికారత కల్పించడం" అనే రెండో ప్యానెల్ చర్చలో భారత గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలకమైన స్థానిక వెటర్నరీ సపోర్ట్ సిస్టమ్‌లను బలోపేతం చేయడం ద్వారా రైతులను శక్తివంతం చేసే వ్యూహాలను పరిశీలిస్తుంది.

కార్యాలయంలోనే ఉద్యోగి ఆత్మహత్య

అమరావతి, నవంబర్ 25:.నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం జి.జమ్ములదిన్నె లో సోమవారం విషాద సంఘటన చోటు చేసుకుంది. అదే గ్రామంలో గ్రామ సచివాలయంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ గ

నవ భారత యువత 'విక్షిత్ భారత్' నిర్మాణం దిశగా ముందుకు సాగుతోంది: డాక్టర్ మాండవ్య

న్యూఢిల్లీ, నవంబర్ 25:ఈరోజు న్యూఢిల్లీలో 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓజ భారత్ వాలంటీర్లు నిర్వహించిన 6 కి.మీల సుదీర్ఘ పాదయాత్ర (పాద యాత్ర)లో కేంద్ర యువజన వ్యవహారాలు డ క్రీడలు మరియు కార్మిక డ ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా పాల్గొన్నారు. "హుమా రా సంవిధాన్ హుమారా స్వాభిమాన్'' నేపథ్యంతో పాదయాత్ర, మేజర్ ధ్యాన్ చంద్ స్టేడియంలో ప్రారంభమైంది, కర్తవ్య మార్గం మరియు ఇండియా గేట్ మీదుగా సాగింది. పాదయాత్రలో 10,000 మందికి పైగా ఎంవై భారత్ యువ వాలంటీర్లు, ప్రముఖ యువకులు, కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం 'ఏక్ పెడ్ మా కే నామ్' కార్యక్రమంతో ప్రారంభమైంది, ఈ సందర్భంగా డాక్టర్ మన్సుఖ్ మాండవియా తన పార్లమెంటరీ సహచరులతో కలిసి ఒక మొక్కను నాటారు. శ్రీ పీయూష్ గోయల్, శ్రీ ధర్మేంద్ర ప్రధాన్, శ్రీ గజేంద్ర సింగ్ షెకావత్, శ్రీ కిరెన్ రిజిజు, శ్రీ అర్జున్ రామ్ మేఘ్వాల్, శ్రీమతి రక్షా నిఖిల్ ఖడ్సే వంటి కేంద్రమంత్రులతో పాటు ఇతర ఎంపీలు పాదయాత్రలో పాల్గొన్నారు. యోగేశ్వర్ దత్, మీరాబాయి చాను, రవి దహియా, యోగేష్ కథునియా వంటి ప్రముఖ యూత్ ఐకాన్‌లు మరియు ఒలింపిక్స్ పతక విజేతలు కూడా పాదయాత్రలో పాల్గొన్నారు.

పాదయాత్ర సందర్భంగా డా.మాండవ్య మీడియాతో మాట్లాడుతూ.. 10 వేల మందికి పైగా 'మై భారత్' యువ వాలంటీర్లు పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దేశంలోని యువత రాజ్యాంగ ప్రవేశికను చదవడమే కాకుండా దాని పట్ల తమ నిబద్ధతను పునరుద్ఘాటించారని కూడా ఆయన హైలైట్ చేశారు. నవ భారత యువత 'విక్షిత్ భారత్' నిర్మాణం దిశగా పురోగమిస్తోందని ఆయన ఉద్ఘాటించారు.

ప్రారంభ సమయంలో, ఒక సమగ్ర ప్రదర్శన భారత రాజ్యాంగం యొక్క ప్రయాణాన్ని ప్రదర్శించింది మరియు ముఖ్య వ్యక్తుల సహకారాన్ని హైలైట్ చేసింది. వీరియడ్ వేషధారణలో ఉన్న యువత డా.బి.ఆర్ వంటి నాయకులను చిత్రీకరించి చరిత్రకు ప్రాణం పోశారు. అంబేద్కర్ మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఒక లీనమయ్యే అనుభవాన్ని అందించారు. మార్గం పొడవునా, పాదయాత్రలో వివిధ ప్రదేశాలలో వైభవంగా సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. సాంప్రదాయ గుజరాతీ నృత్యాలు, రాజస్థానీ జానపద నృత్యాలు మరియు శక్తివంతమైన పంజాబీ భాంగ్రాతో సహా మంత్రముగ్ధులను చేసే సాంస్కృతిక ప్రదర్శనలను పాల్గొనేవారు ఆనందించారు.

యువతలో రాజ్యాంగ విలువలను పెంపొందించే లక్ష్యంతో సాగిన ఈ పాదయాత్రలో ఇండియా గేట్ వద్ద యువత సమిష్టిగా ఉపోద్ఘాతం చదివే ప్రత్యేక వేడుకను నిర్వహించారు. ఈ కార్యకలాపం భారత రాజ్యాంగానికి పునాదిగా ఉపోద్ఘాతం యొక్క పాత్రను మరియు దాని ప్రధాన విలువలైన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మరియు సోదరభావాన్ని హైలైట్ చేసింది. కేంద్ర మంత్రులు, ఎంపీలు హాజరైన ఈ కార్యక్రమం భారత ప్రజాస్వామ్యంలో ఈ సూత్రాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పింది. జాతీయ ఐక్యతకు చిహ్నమైన ఇండియా గేట్ యొక్క స్థానం వేడుక ప్రభావాన్ని మరింత పెంచింది. పీఠిక పఠనం తరువాత, డాక్టర్ మాండవ్య తన పార్లమెంటరీ సహచరులతో కలిసి నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కార్యక్రమంలో యువ నిశ్చితార్థం ప్రధాన భాగం, కార్యక్రమం అంతటా ఓజ భారత్ రిజిస్ట్రేషన్ డ్రైవ్‌లు జరిగాయి. పాల్గొనేవారు ఉపోద్ఘాత నేపథ్య సెల్ఫీ పాయింట్‌లతో రోజును సంగ్రహించవచ్చు. మార్గంలో, ఓజ భారత్ వాలంటీర్లు పాల్గొనేవారి కోసం రిఫ్రెష్‌మెంట్ స్టాల్స్‌ను ఏర్పాటు చేయడం ద్వారా మరియు స్వచ్ఛ భారత్ అభియాన్‌లో చురుకుగా పాల్గొనడం ద్వారా గణనీయంగా సహకరించారు, పాదయాత్ర సాగే మార్గం అంతటా పరిశుభ్రతను నిర్ధారించారు.

ఎన్‌వైకెఎస్, ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి మరియు భారత్ స్కౌట్స్ డ గైడ్స్‌తో సహా ఎన్‌సిఆర్ ప్రాంతంలోని 125 పైగా కళాశాలలు మరియు వివిధ సంస్థల నుండి యువతను పాదయాత్ర విజయవంతంగా నిమగ్నం చేసింది. రాజ్యాంగం యొక్క 75వ సంవత్సర వేడుకలలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా పనిచేసింది. విక్షిత్ భారత్ కోసం రాజ్యాంగ విలువలను పరిరక్షించడంలో మరియు ప్రోత్సహించడంలో యువత పాత్రను ఈ కార్యక్రమం నొక్కి చెప్పింది.

బైక్ ను ఢీకొన్న బస్సు.. ఇద్దరు దుర్మరణం

ఆదిలాబాద్, నవంబర్ 25: జైనథ్ మండల కేంద్రంలోని హనుమాన్ మందిర్ ఆలయ సమీపంలో సోమవారం ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఉట్నూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు జైనథ్ మీదుగా చంద్రపూర్ కు బైక్ పై వస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది.

ఆదిలాబాద్ లోని మసూద్ నగర్ కు చెందిన షేక్ అలీ (63) తన మనవడు షేక్ ఇజ్వాన్ (12) అక్కడికక్కడే మృతిచెందారు. మరో మనవడు షేక్ అర్వన్ తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలయ్యారు. ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనతో నడిరోడ్డుపై రక్తపుటేరులతో విషాదం చోటుచేసుకుంది. జైనథ్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు సాగిస్తున్నారు.

బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి

కడప నవంబర్ 25:: కార్తీకమాస ఉత్సవాలను పురస్కరించుకొని, పులివెందుల నియోజకవర్గం వేముల మండలం, కొండ్రెడ్డి పల్లె గ్రామంలో వెలసిన శ్రీ మోపురి భైరవేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు కుటుంబ సభ్యులతో పూజారి చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ మోపురి భైరవేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి, రైతులు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతకుముందుగా ఆలయ కమిటీ చైర్మన్ ఓబుల్ రెడ్డి, వెంకటరమణారెడ్డిలు ఆయనకు ఘన స్వాగతం పలికి, సత్కరించారు.

అనంతరం భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై, వారిక ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని తెలియజేశారు. అనంతరం ఆయన బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో కార్మికుడి ఆత్మహత్య..

ఆదిలాబాద్, నవంబర్ 25: ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని శ్యామనాయక్ తాండకు చెందిన జాదవ్ భిక్కు(34) ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం చోటుచేసుకుంది. ఆయన బంధువులు తెలిపిన వివరాలు ప్రకారం? విద్యుత్ శాఖలో అన్ మ్యాన్ కార్మికుడిగా పనిచేస్తున్న భిక్కు కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు.

దీంతో మనస్థాపం చెంది విషం తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడాడు. దీంతో ఆదిలాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడని ఆయన బంధువులు తెలిపారు. మృతునికి భార్యతో పాటు ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుర్లు ఉన్నారని తెలిపారు.

హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలం : ఎంపీ అవినాష్

పులివెందుల, నవంబర్ 25: ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సాధించడమే వైకాపా లక్ష్యమని ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన నివాస ప్రాంగణంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పులివెందుల నియోజకవర్గం, ఇతర ప్రాంతాల ప్రజలు ఆయనను కలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు.

ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తానన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో శరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.

గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుధాకర్ రెడ్డి, రంగనాథ స్వామి, తూర్పు ఆంజనేయ స్వామి, పరమట ఆంజనేయస్వామి గుడి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ? కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ భృతి లాంటి పథకాలను కూటమి ప్రభుత్వం పక్కన పెట్టిందన్నారు.

కుటుంబ సభ్యుల కోసమే రేవంత్ పాలన ..మహబూబాబాద్ మహా ధర్నాలో కెటిఆర్

–ప్రజల కోసం పనిచేయని సీఎం
–బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపాటు
–మహబూబాబాద్ ధర్నాలో ప్రసంగం
–కొత్త నియంతకు బుద్ధిచెప్పేందుకు మానుకోట సిద్ధమైంది
–ఫార్మా విలేజ్ ఎవరి కోసం?
–లగచర్లకు సీఎం వెళ్లి ఉంటే ఉరికించి కొట్టేవారు.. అది రైతుల పవర్

మహబూబాబాద్, నవంబర్ 25: లగచర్లలో ఉండే బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. వారి భూములను తీసుకుంటామని చెబుతే మా ఆడబిడ్డలు 9 నెలల పాటు ధర్నా చేసి నిరసన తెలిపారని అన్నారు. 9 నెలలుగా సొంత నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ ముఖ్యమంత్రికి సమయం లేదని విమర్శించారు. . గిరిజన, దళిత, పేద రైతులకు మద్దతుగా మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం నాడు నిర్వహించిన మహాధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఈ ముఖ్యమంత్రికి ఎక్కే విమానం దిగే విమానం అన్నట్లుగా 28 సార్లు ఢిల్లీకి పోయిండు.. కనీసం 28 పైసలు కూడా తేలేదని ఎద్దేవా చేశారు. సొంత నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి మీద ప్రజలు తిరగబడుతున్నారని తెలిపారు. మొన్న అధికారులు పోతే ప్రజలు నిరసన తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి, ఉరికించి కొట్టేవారని అన్నారు. ఎందుకంటే ఢిల్లీలో రైతులు ఏడాది పాటు ఆందోళన చేసి మోదీ లాంటి వ్యక్తినే నల్ల చట్టాల నుంచి వెనక్కి తగ్గేలా చేశారని గుర్తుచేశారు. రైతుల పవర్ అంటే ఆ విధంగా ఉంటుందని.. అలాంటి పవర్ ఉన్న రైతులతో రేవంత్ రెడ్డి పెట్టుకున్నారని మండిపడ్డారు.

ఫార్మా విలేజ్ ఎవరి కోసమని కేటీఆర్ ప్రశ్నించారు. తన అల్లుడి కోసం రేవంత్ రెడ్డి పేదవాళ్ల భూములను గుంజుకుంటున్నారని మండిపడ్డారు. ఈ ముఖ్యమంత్రి తన సొంత అల్లుడు, అదానీ, అన్న తమ్ముని కోసం తప్ప రాష్ట్ర ప్రజల కోసం వని చేయడం లేదని విమర్శించారు. మరో 10 రోజులైతే రేవంత్ రెడ్డి పాలనకు ఏడాది అవుతుందని గుర్తుచేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. 420 హామీలు ఇచ్చారా ఒక్క హామీనైనా నెరవేర్చారా అని ప్రశ్నించారు. ఇక్కడున్న దోర్నకల్, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఇదే మానుకోట 14 ఏళ్ల కిందట ఇదే మానుకోట తెలంగాణ ఉద్యమంలో ఓ కీలకమైన మలుపునకు కారణమైందని అన్నారు. మళ్లీ అదే మానుకోట ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ భూములు గుంజుకుంటూ ఏం చేసుకుంటారో చేసుకోండి అంటున్న కొత్త నియంతకు బుద్ధిచెప్పేందుకు సిద్ధమైందని తెలిపారుఅసలు ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్లలో ఏం జరిగిందో ప్రజలు తెలుసుకోవాలని అన్నారు.

కేసీఆర్ ఉన్నప్పుడు రైతుబంధు, రైతు బీమా, 24 గంటలు కరెంట్ టైమ్ వస్తుండే అని కేటీఆర్ తెలిపారు. అదే రేవంత్ రెడ్డి వచ్చాక రైతుబంధు ఎగ్గొట్టిండని.. పింఛన్ పెంచలేదని.. బోనస్ బోగస్ అయ్యిందని తెలిపారు. ఆడబిడ్డలకు మహాలక్ష్మి స్కీం రాలేదని అన్నారు. . మహారాష్ట్రకు పోయి కూడా ఆడబిడ్డలను మోసం చేసే ప్రయత్నం చేస్తే అక్కడి ఆడబిడ్డలు బుద్ధి చెప్పారని తెలిపారు.

తాను ఇక్కడకు వస్తుంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతామని అంటున్నారని కేటీఆర్ తెలిపారు. తాను డీజీపీ, ఎస్సీ గారిని అడుగుతున్నా.. రాళ్లతో కొడతామంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కేసులు మా మీద మాత్రమే పెడుతారా కాంగ్రెస్ ఎమ్మెల్యేల మీద కేసులు ఉండవా అని నిలదీశారు.తమ గిరిజన రైతుల కోసం కదులుతూ మానుకోటలో ధర్నా చేస్తామంటే లగచర్లలో జరిగిన సంఘటనకు మానుకోటలో ధర్నా ఎందుకు అని డీజీపీ ప్రశ్నించారని తెలిపారు. కొడంగల్ రైతుల కోసం ఒక్క మానుకోటలోనే కాదు రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఎక్కడెక్కడ దళితులు, బీసీలు, గిరిజనులు ఉన్నారో అక్కడ ధర్నా చేస్తామని స్పష్టం చేశారు. సన్నకారు, బక్క చిక్కిన రైతులతో పెట్టుకున్న ఈ రేవంత్ రెడ్డికి తప్పకుండా బుద్ధి చెప్పే సమయం వస్తుందని స్పష్టం చేశారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకిలించే దాకా వదిలిపెట్టమని చెప్పారు

కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతామంటే, పెట్రోల్ పోస్తామంటే భయపడమని కేటీఆర్ అన్నారు. తాము కేసీఆర్ తయారు చేసిన దళమని, భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మానుకోట రాళ్ల మహత్మ్యం ఏందో తెలంగాణను అడ్డుకున్న వాళ్లందరికీ తెలుసని అన్నారు. మానుకోటలో 14 ఏళ్ల క్రితమే నిప్పు పుట్టి ఆ తర్వాత తెలంగాణ వచ్చిందని అన్నారు. ఇవాళ మీరు పర్మిషన్ ఇవ్వకుంటే హైకోర్టుకు వెళ్లి పర్మిషన్ తెచ్చుకున్నామని అన్నారు. ఈ మహా ధర్నాకు వెయ్యి మంది అనుకుంటే 25 వేల మంది వచ్చారని అంటే ప్రభుత్వం మీద ఎంత కోపం, వ్యతిరేకత ఉందో ఈ మానుకోట మహాధర్నా చూస్తే అర్థమవుతోందని అన్నారు.

ఈ ధర్నా కార్యక్రమంలో మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, జగదీశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీలు తక్కలపల్లి రవీందర్రావు, మధుసూదన్ చారి, ఎమ్మెల్యేలు పళ్ళ రాజేశ్వర్ రెడ్డి కౌశిక్ రెడ్డి,ఎంపీ వద్దిరాజు రవిచంద్ర.మాజీ ఎమ్మెల్యేలు డి ఎస్ రెడ్యా నాయక్,బానోతు శంకర్ నాయక్, పెద్ది సుదర్శన్ రెడ్డి, బానోతు హరిప్రియ, తాటికొండ రాజయ్య, గండ్ర వెంకటరమణారెడ్డి, నన్నపనేని నరేందర్. బిఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మానుకోట మున్సిపాలిటీ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి. వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, సొసైటీ చైర్మన్ నాయిని రంజిత్, యాళ్ల మురళీధర్ రెడ్డి, పర్మాలశ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

కోపంతో కల్యాణ లక్ష్మి చెక్కులు ఆపకండి : ఎమ్మెల్యే మాధవరం

హైదరాబాద్, నవంబర్ 25:: నా మీద కోపంతో ప్రభుత్వం కల్యాణ లక్ష్మిచెక్కులు ఆపొద్దని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో నెల రోజులుగా 550 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు నిలిపివేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి చేతుల మీదగా లబ్ధిదారులకు అందజేస్తామని నెల రోజులుగా అధికారులు చెపుతున్నారు. కానీ ఇవ్వడం లేదని ఆరోపించారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు ఎమ్మెల్యేలు పంపిణీ చేసే ఆనవాయితీ ఉంది.

కానీ అధికారులు మాత్రం మంత్రి వస్తేనే లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని అంటున్నారని విమర్శించారు. నెల రోజులుగా మంత్రి రావడం లేదు, చెక్కులు ఇవ్వడం లేదు. నేను రావడం అధికారులకు ఇబ్బంది అయితే అధికారులే పంపిణీ చేయాలన్నారు. రేపు ఉదయం 11 గంటల వరకు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయకపోతే తహసీల్దార్ ఆఫీసు దగ్గర ధర్నా చేస్తామని హెచ్చరించారు.

విధుల్లోకి బల్దియా కమిషనర్ ఇలంబర్తి

హైదరాబాద్, నవంబర్ 25:జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి సోమవారం నుంచి పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండనున్నారు. ఎన్నికల పరిశీలకులుగా ఝార్ఖండ్ ఎన్నికల విధులు ముగించుకొని నగరానికి చేరుకున్న కమిషనర్.. సోమవారం జీహెచ్ఎంసీ విధుల్లో చేరనున్నారు.

గడిచిన 25 రోజులుగా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటూ ఆయా శాఖల విభాగాల అధికారులతో దిశానిర్దేశం చేశారు. టెలీకాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తూ పనులను అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ వార్షిక బడ్జెట్, స్టాండింగ్ కమిటీ సమావేశాలు, సర్వసభ్య సమావేశాలపై పెండింగ్ పడడంతో వీటిపై కమిషనర్ దృష్టి సారించనున్నారు.

దొడ్డి కొమరయ్య త్యాగం వెలకట్టలేనిది

–చందనచెరువు కట్టపై దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



హైదరాబాద్, నవంబర్ 25:తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమరయ్య అని, ఆయన త్యాగం వెలకట్టలేమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ చందనచెరువు కట్టపై మీర్‌పేట కుర్మ సంఘం అధ్యక్షుడు మహేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ఆదివారం మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి ఆవిష్కరించారు. దొడ్డి కొమరయ్య త్యాగాలను కొనియాడుతూ కళాకారులు పాటలు పాడి అలరింపజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమరయ్య కనబర్చిన పోరాట పటిమను ఎప్పుడు మర్చిపోకూడదన్నారు. చందన చెరువు కట్టపై మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం మన అదృష్టం అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కార్పొరేటర్లు పోరెట్టి పద్మ భాస్కర్ రెడ్డి, సిద్దాల లావణ్య బీరప్ప, సిద్దాల లాడ్స్ బీరప్ప, సిద్దాల మౌనిక శ్రీశైలం, సిద్దాల పద్మ అంజయ్య, అర్కల భూపాల్ రెడ్డి ఏనుగు అనిల్‌కుమార్, నవీన్ గౌడ్, బొక్క రాజేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దీప్‌లాల్ చౌహాన్, అర్కల కామేశ్‌రెడ్డి, రాజ్‌కుమార్, సిద్దాల భరత్ తదితరులు ఉన్నారు.

ప్రతిఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకుంటే సమాజంలో మార్పు వస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఇటీవల అకాల మరణం చెందిన నరేశ్‌కుమార్ కుటుంబాన్ని ఆమె ఆదివారం పరామర్శించారు. అనంతరం మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఏఐండ్ ఎం టూవీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరుపున సమకూర్చిన రూ.20లక్షలను నరేశ్‌కుమార్ కుటుంబానికి ఎమ్మెల్యే చేతులమీదగా అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితారెడ్డి మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారిని ఆదుకున్న ఏఐండ్ ఎం టూవీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను ఆమె అభినందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అర్కల భూపాల్ రెడ్డి, అర్కల కామేశ్ రెడ్డి, నాయకులు పోరెడ్డి భాస్కర్ రెడ్డి, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నరేందర్ యాదవ్, సతీశ్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే రామచంద్రారెడ్డికి హరీష్ రావు నివాళులు

మెదక్, నవంబర్ 25: సిద్దిపేట జిల్లా కొండపాక మండల కేంద్రంలో దొమ్మాట మాజీ ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి మృతదేహానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ రామచంద్రారెడ్డి తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ కు ఎంతో ఆత్మీయులన్నారు. రామచంద్రారెడ్డి నిత్యం ప్రజాసేవ, అభివృద్ధిపైనే తపన పడ్డారన్నారు.రామచంద్రారెడ్డి కోరిక మేరకు గత కేసీఆర్ ప్రభుత్వంలో రూ.10కోట్లు గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేశారన్నారు. రామచంద్రారెడ్డి ఆసుపత్రి వైద్య ఖర్చులకు గత ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయన్ని అందించారు. అదేవిధంగా ఇంటి స్థలాన్ని కూడా మంజూరు చేసి గౌరవించుకున్నామన్నారు. వారి మృతి బాధాకరం, దురదృష్టకరమని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానన్నారు.



లచిత్ బోర్ఫుకాన్ మొఘల్ శక్తుల ఓటమి విదేశీ దండయాత్రకు వ్యతిరేకంగా ప్రధాని నరేంద్ర మోదీకి స్ఫూర్తినిచ్చింది: శ్రీ సర్బానంద సోనోవాల్

న్యూఢిల్లీ, నవంబర్ 25:కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్ డ జలమార్గాల శాఖ మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ ఈరోజు ఇక్కడ గొప్ప అహోమ్ మిలిటరీ కమాండర్ లచిత్ బోర్ఫుకాన్ 402వ జయంతి సందర్భంగా ఆయనకు నివాళు లర్పించారు. లచిత్ బోర్ఫుకాన్‌లోని సైనిక మేధావి అస్సాంలో మొఘల్ దండయాత్రను ఎలా ఓడించారో, అది ఎలాంటి విదేశీ దండయాత్ర లేదా ప్రభావానికి వ్యతిరేకంగా మరియు మాతృభూమి గౌరవాన్ని అన్నివిధాలా రక్షించడానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ యొక్క సంకల్పానికి స్ఫూర్తినిచ్చింది.

భారతదేశం యొక్క అత్యంత ప్రసిద్ధ కుమారులలో ఒకరైన మహావీర్ లచిత్ బర్ఫుకాన్ తన అసమానమైన శౌర్యం మరియు దేశభక్తితో మనందరికీ స్ఫూర్తినిస్తూనే ఉన్నారు. ఈరోజు, ఆయన 402వ జయంతి సందర్భంగా, న్యూ ఢిల్లీలోని నా అధికారిక నివాసంలో గొప్ప అహోం జనరల్‌కు నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా శ్రీ సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ, "లచిత్ బోర్ఫుకాన్ యొక్క ధైర్యసాహసాలు, తిరుగులేని బలం, ధైర్యం మరియు పరాక్రమం యొక్క కథ మన దేశానికి, ముఖ్యంగా యువతకు స్ఫూర్తినిస్తుంది. చారిత్రాత్మక నావికాదళ యుద్ధం సరైఘాట్ సమయంలో అతని నాయకత్వం మరియు వ్యూహాత్మక ప్రజ్ఞ అతన్ని శక్తివంతమైన మొఘల్ దళాలకు వ్యతిరేకంగా అస్సాంను రక్షించిన హీరోగా అమరుడిని చేసింది. అతని ఆధ్వర్యంలో అస్సామీ సైన్యం అస్సాం అస్తిత్వాన్ని మాత్రమే కాకుండా భవిష్యత్తును కూడా కాపాడింది. లచిత్ బోర్ఫుకాన్ దేశభక్తి, భక్తి, మరియు అతని దేశం పట్ల అనమానమైన నిబద్ధత ప్రతి భారతీయునికి స్ఫూర్తిదాయకంగా పనిచేస్తాయి. అతని వారసత్వం మనకు స్వావలంబన, ధైర్యం మరియు దేశం పట్ల అచంచలమైన అంకితభావం యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది. మనం ఆయన స్మృతిని గౌరవిస్తున్నప్పుడు, మన భూమి మరియు వారసత్వాన్ని రక్షించడంలో అతను ప్రదర్శించిన అదే స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ, బలమైన, సంపన్నమైన మరియు స్వావలంబన కలిగిన దేశాన్ని నిర్మించడానికి కృషి చేద్దాం. మన దేశాన్ని ఆత్మనిర్భర్ డ వికసిత్ భారత్‌గా పునర్నిర్మించడానికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జీ యొక్క దూరదృష్టితో కూడిన నాయకత్వంలో మేము ముందుకు సాగుతున్నప్పుడు లచిత్ బోర్ఫుకాన్ యొక్క నేషన్ యొక్క మొదటి సూత్రం తరాలకు, ముఖ్యంగా యువతకు స్ఫూర్తినిస్తుంది.

శ్రీ సర్బానంద సోనోవాల్ ఇంకా జోడించారు, "సరైఘాట్ యుద్ధం బ్రహ్మపుత్ర జలమార్గాలపై జరిగిన గొప్ప నావికా యుద్ధాలలో ఒకటి. ఇక్కడే లచిత్ బోర్ఫుకాన్ యుద్ధరంగంలో అంతర్గత జలమార్గాల యొక్క వ్యూహాత్మక ప్రాముఖ్యతను గుర్తించాడు. లచిత్ దార్శనికతతో స్ఫూర్తి పొంది, దేశంలోని జలమార్గాలను బలోపేతం చేయడానికి మరియు మన రాష్ట్రాన్ని శక్తివంతం చేయడానికి బ్రహ్మపుత్ర యొక్క సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడానికి మేము చర్యలు తీసుకున్నాము. సరైఘాట్ యుద్ధం మనుగడ కోసం జరిగిన పోరాటం, అస్సామీ దేశం యొక్క గౌరవం మరియు ఆత్మగౌరవాన్ని నిలబెట్టే పోరాటం.

భారతదేశంపై తమ ఆధిపత్యాన్ని స్థాపించాలని నిశ్చయించుకున్న మొఘలులు లచిత్ బోర్ఫుకాన్‌లో భయంకరమైన సవాలును ఎదుర్కొన్నారు. అతని ప్రకాశం మరియు ధైర్యం వారి ఆశయాలను అడ్డుకోవడమే కాకుండా శక్తివంతమైన మొఘల్ సామ్రాజ్యం యొక్క బలహీనతలను కూడా బహిర్గతం చేసింది. మాతృభూమి పట్ల ఆయనకున్న అచంచలమైన అంకితభావం మరియు గౌరవం తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. గౌరవనీయులైన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, లచిత్ బోర్ఫుకాన్ అందించిన ఉదాహరణను అనుసరించి, దేశ ఐక్యత మరియు సమగ్రతను కాపాడేందుకు నిర్ణయాత్మక చర్య తీసుకున్నారు. లచిత్ వలె, అతను భారతదేశాన్ని బాహ్య దురాక్రమణ నుండి రక్షించడంలో మరియు మన గొప్ప దేశం యొక్క సార్వభౌమత్వాన్ని నిర్ధారించడంలో దృఢమైన సంకల్పాన్ని ప్రదర్శించాడు. మొఘల్ శక్తులపై లచిత్ బోర్ఫుకాన్ ఓటమి విదేశీ దండయాత్ర లేదా ప్రభావానికి వ్యతిరేకంగా మరియు మా భారతి గౌరవాన్ని కాపాడటానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యొక్క సంకల్పానికి స్ఫూర్తినిస్తుంది.

పురాణ అహోం జనరల్ మహావీర్ లచిత్ బోర్ఫుకాన్ 402వ జయంతి ఈరోజు ఇక్కడ కేంద్రమంత్రి అధికారిక నివాసంలో ఘనంగా జరిగింది. మినిస్ట్రీ ఆఫ్ షిప్పింగ్ మరియు వాటర్‌వేస్ (ఓనీఖూచి) నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ చరిత్రకారుడు శ్రీ సంజీవ్ సన్యాల్, ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి సభ్యుడు నహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు

బంజారాహిల్స్‌లో అపరేషన్ రోప్.. రోడ్డుపై ఆక్రమణల తొలగింపు

హైదరాబాద్, నవంబర్ 25:బంజారాహిల్స్(ఃజీనితీజీతీజీ ఊతిత్రీత్రీబ) రోడ్ నెం 14లో ట్రాఫిక్ పోలీసులు అపరేషన్ రోప్(ర్రాజూవతీజీబితినీని ఖీనీజూవ) కార్య క్రమాన్ని చేపట్టారు. నందినగర్ నుంచి బనవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌కు వెళ్లేదారిలో వెలిసిన రోడ్డు అక్రమణలను ట్రాఫిక్ పోలీసులు సోమవారం తొలగించారు. టిఫిన్ సెంటర్లు, టీ స్టాళ్లు, పండ్ల వ్యాపారాలు రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు చేస్తుండడంతో పాటు వాహనాలు పార్క్ చేస్తుండడంతో ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఏర్పడుతున్నట్లు గుర్తించిన ట్రాఫిక్ పోలీసులు ఇటీవల వారికి హెచ్చరికలు జారీ చేశారు. అయినప్పటికీ వర్తతి మార్చుకోకపోవడంతో వాటిని తొలగించారు. మరోసారి రోడ్డు ఆక్రమణలకు పాల్పడితే కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని ట్రాఫిక్ ఏసీపీ కట్టా హరిప్రసాద్ హెచ్చరించారు.

ప్రాంతీయ పార్టీలతోనే బిసిలకు న్యాయం .. ఎమ్మెల్సీ కవిత

–బిజెపి కులగణనకు వ్యతిరేకి
–ఒక నెలలో బిసి కుల గణన సాధ్యమా
–బిసి డెడికేటెడ్ కమిషన్ బుసాని తో నివేదిక ఇచ్చిన ఎమ్మెల్సీ కవిత
–కామారెడ్డి డిక్లరేషన్ కాంగ్రెస్ అమలు చేయాల్సిందే

హైదరాబాద్, నవంబర్ 25: రాజ్యాంగం ప్రకారం బీసీలకు హక్కులు కల్పించలేదని, ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి వచ్చాక బీసీలకు న్యాయం జరిగిందని తెలిపారు జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత. బీసీలకు రాజకీయంగా, ఆర్థికంగా ప్రాంతీయ పార్టీలతోనే జరిగిందన్నారు. బీసీ సంఘాలు, యునైటెడ్ ఫులే ఫ్రంట్, తెలంగాణ జాగృతి నాయకులతో కలిసి కవిత డెడికేటెడ్ కమిషన్ బుసాని వెంకటేశ్వరరావుకు 35 పేజీల 'బీసీల సమగ్ర అధ్యయన నివేదిక' అందజేశారు.

అనంతరం ఆమె మాట్లాడుతూ.. బీజేపీ కులగణనకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో చెప్పిందని, బీజేపీ డీఎన్ఏలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు వ్యతిరేకంగా ఉందని విమర్శించారు. అదేవిధంగా బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, బీసీలకు హామీ ఇచ్చిన విధంగా కాంగ్రెస్ పార్టీ.. కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

కులగణనకు చట్టబద్ధత ఉందా..

కులగణనకు చట్టబద్ధత ఉందోలేదో రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. కులగణకు బీజేపీ వ్యతిరేకమని విమర్శించారు. కులగణన చేపట్టబోమని బీజేపీ సుప్రీంకోర్టుకు అఫిడవిట్ ఇచ్చిందని గుర్తు చేశారు. బీజేపీ ద్వంద వైఖరిని బీసీలు ఖండించాలన్నారు. కేసీఆర్ నాయకత్వంలోని గత ప్రభుత్వం బీసీలకు ఎంతో న్యాయం చేసిందన్నారు.

ఒక నెలలోనే నివేదిక ఎలా..

11 నెలల పాటు బీసీ డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయలేదని, నెల రోజుల్లో డెడికేటెడ్ కమిషన్ రిపోర్ట్ ఎలా ఇస్తుందని ప్రశ్నించారు. కులగణన కోర్టుల్లో నిలబడుతుందా లేదా అనేది ప్రభుత్వం చెప్పాలన్నారు కవిత. బీసీల అనుమానాలను కాంగ్రెస్ ప్రభుత్వం నివృత్తి చేయాలని సూచించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో అనేక చోట్ల ఇంటికి కుల గణన స్టిక్కర్లు అంటించలేదని తెలిపారు. డెడికేటెడ్ కమిషన్ ఇండిపెండెంట్‌గా పని చేయాలన్నారు. కమిషన్ రిపోర్ట్ రాజకీయ రిజర్వేషన్లకు పరిమితం కాకూడదని, ఇతర బీసీ అంశాలపై నివేదిక ఇవ్వాలన్నారు. మహిళా రిజర్వేషన్ల కోసం పోరాటం చేసినట్లు బీసీల కోసం పోరాటం చేస్తామని హెచ్చరించారు.

ఇది భూమి కోసం.. భుక్తి కోసం జరుగుతున్న పోరాటం : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్, నవంబర్ 25: సీఎం రేవంత్ రెడ్డి మన భూములను గుంజుకుంటున్నాడని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. కేసీఆర్ మన బిడ్డలకు సన్న బియ్యంతో భోజనం పెట్టారని అన్నారు. కానీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత పురుగుల అన్నం పెడుతున్నారని మండిపడ్డారు. ఇది మన భూమి, భుక్తి కోసం జరుగుతున్న పోరాటమని స్పష్టం చేశారు.

కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో దళిత, గిరిజన, పేద రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం దమనకాండకు నిరసనగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. ఈ మహాధర్నాలో పాల్గొన్న ఆర్ఎస్ ప్రవీణ్ పాల్గొని ప్రసంగించారు. లగచర్లలో తమ భూముల కోసం పోరాడుతున్న మన బిడ్డలకు మద్దతుగా నిలుద్దామని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. పేద, దళిత, గిరిజన రైతన్నలను అక్రమ కేసులు పెట్టి జైల్లో వేస్తే వారి భర్తల కోసం మన ఆడబిడ్డలు పోరాటం చేస్తున్నారని చెప్పారు. వారికి సంఘీభావంగా తెలంగాణ బిడ్డలుగా మనం కూడా చేయి చేయి కలుపుదామని.. పోరాడుదామని అన్నారు.

లగచర్లలో తమ భూముల కోసం పోరాడుతున్న మన బిడ్డలకు మద్దతుగా పేద దళిత గిరిజన రైతన్నలను అక్రమ కేసులు పెట్టి జైల్లో వేస్తే.. వారి భర్తల కోసం మన ఆడబిడ్డలు పోరాడుతున్నారు, వారికి సంఘీభావంగా తెలంగాణ బిడ్డలుగా మనం కూడా చేయి కలుపుదాం.. పోరాడుదాం.

సొంత విగ్రహాన్ని ఆవిష్కరించిన బెంగాల్ గవర్నర్.. వెల్లువెత్తిన విమర్శలు

కోల్‌కతా, నవంబర్ 25:పశ్చిమ బెంగాల్ గవర్నర్ ఆనంద్ బోస్‌పై మరో వివాదం చెలరేగింది. తన సొంత విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. దీనిపై విమర్శలు వెల్లువెత్తాయి. అయితే రాజ్‌భవన్ కార్యాలయం స్పష్టత ఇచ్చింది. అది వాస్తవం కాదని పేర్కొంది. బెంగాల్ గవర్నర్ పదవిని ఆనంద్ బోస్ చేపట్టి నవంబర్ 23కు మూడేళ్లయ్యింది. ఈ సందర్భంగా ఆ రాష్ట్రానికి చెందిన కొందరు కళాకారు లు తమ కళా రూపాలను ఆయనకు బహూకరించారు. ఈ నేపథ్యంలో శిల్పి పార్థ సాహా రూపొందించిన తన సొంత విగ్రహాన్ని కోల్‌కతాలోని ఇండియన్ మ్యూజియంలో గవర్నర్ ఆనంద్ బోస్ ఆవిష్కరించారు.

కాగా, బెంగాల్ గవర్నర్ ఆనంద్ బోస్ తన సొంత విగ్రహాన్ని ఆవిష్కరించడంపై విమర్శలు వెల్లువెత్తాయి. సొంత పబ్లిసిటీ కోసం ఆయన ఆరాటపడుతున్నారని ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఎంసీ ఆరోపించింది. 'స్వాతంత్ర్యం తర్వాత భారతదేశం ఎప్పుడూ ఇలాంటి విచిత్రమైన సంఘటన చూడలేదు. రాజ్యాంగ పదవికి నియమించిన ఒక వ్యక్తి రోమన్ చక్రవర్తిలా వ్యవహరిస్తున్నారు' అని టీఎంసీ నేత జై ప్రకాష్ మజుందార్ విమర్శించారు.

మరోవైపు ఈ విమర్శలపై రాజ్‌భవన్ కార్యాలయం స్పందించింది. గవర్నర్ తన సొంత విగ్రహాన్ని ఆవిష్కరించినట్లుగా మీడియాలో వచ్చిన వార్తలు వాస్తవం కాదని తెలిపింది. చాలా మంది కళాకారులు తమ కళారూపాలను గవర్నర్‌కు సమర్పించినట్లు పేర్కొంది. ఇందులో భాగంగా ఒక సృజనాత్మక శిల్పి గవర్నర్ బోస్ శిల్పాన్ని రూపొందించి బహూకరించినట్లు వివరించింది. అయితే దురదృష్టవశాత్తూ తన సొంత విగ్రహాన్ని గవర్నర్ ఆవిష్కరించినట్లుగా తప్పుడు ప్రచారం జరుగుతోందని ఎక్స్‌లో పేర్కొంది.

రాజ్యాంగ పరిరక్షణకు ఉద్యమించాలి

ఖమ్మం నవంబర్ 25: భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) పూర్వ విద్యార్థి నాయకులంతా రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమానికి నాయకత్వం వహించాలని మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ నాగేశ్వర్ తెలిపారు. ఖమ్మంలోని ఎస్ ఆర్ గార్డెన్స్ వేదికగా 1970 నుండి 2024 వరకు ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో పని చేసిన ? చేస్తున్న వారందరు కలిసి ఏర్పాటు చేసిన ఆత్మయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

అంతకు ముందు జెండావిష్కరణతో ప్రారంభమైన సమ్మేళన కార్యక్రమానికి పూర్వ ఎస్ఎఫ్ఐ నాయకులు వేలాదిగా విచ్చేశారు. ఉత్సాహభరితంగా సాగిన ఈ కార్యక్రమంలో కళాకారుల ఆటపాటలు, ఉద్వేగ భరిత ఉపన్యాసాలతో కార్యక్రమానికి విచ్చేసిన వారు గత ఉద్యమ కాలం నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

ఈ సందర్భంగా ప్రొఫెసర్ నాగేశ్వర్ మాట్లాడుతూ ప్రశ్నించే తత్వంతోనే ఎన్ఎఫ్ఐ ప్రస్థానం ప్రారంభమవుతుందని తెలిపారు. ఒక్కసారి ఎస్ఎఫ్ఐ ఉద్యమంతో మమేకమైతే, ప్రశ్నించే తత్వం పెంపొందుతుందని అన్నారు. రాజకీయాలకు దూరంగా ఉన్నా, ఆచరణలో మాత్రం స్పందించే గుణం, ప్రశ్నించే తత్వం వెంటాడుతూనే ఉంటుందని అన్నారు.

ఏకతాటిపైకి తెచ్చిన అద్భుత ప్రయత్నం

ప్రొఫెసర్ నాగేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమ నాయకులను ఏకతాటిపైకి తీసుకు వచ్చి అద్భుత ప్రయత్నమే ఈ సమ్మేళనమని, పూర్వవిద్యార్థి ఉద్యమ వేదిక నాయకులను అభినందించారు. ఇదే ఉత్సాహంతో సంపూర్ణ విద్యార్థులుగా ఎదిగిన పూర్వ విద్యార్థి నాయకులు రాజ్యాంగ పరిరక్షణకు నడుం బిగించాలని కోరారు. రాజ్యాంగ విలువల పరిరక్షణకు ఉద్యమాలు జరగాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. మత విశ్వాసాలకు తాము వ్యతిరేకులం కాదని, మతం పేరిట సాగుతున్న విధ్వంసానికి వ్యతిరేకమని నాగేశ్వరరావు తెలిపారు.

ఎందరికో రాజకీయాల్లో ఓనమాలు నేర్పిన ఎస్ఎఫ్ఐపూర్వ ఎస్ఎఫ్ఐ నాయకుడు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షుడు వి.కృష్ణయ్య మాట్లాడుతూ అధ్యయనం పోరాటం నినాదంతో ప్రారంభమైన ఎస్ఎఫ్ఐ దేశంలో ఎందరికో రాజకీయ ఓనమాలు నేర్పిందని అన్నారు. స్వాతంత్ర్యం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలతో ఉద్యమించిన పూర్వ విద్యార్థి నాయకులు, కార్పొరేట్ కమ్యూనల్ రాజ్య స్థాపనకు వ్యతిరేకంగా ఉద్యమించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ విద్యార్థి ఉద్యమ నాయకుడు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధు, సీనియర్ నాయకులు, ఎం.సుబ్బారావు, సాయిబాబా, పోతినేని సుదర్శన్, దేవేంద్ర, నాగేశ్వర్, కళ్యాణం వెంకటేశ్వరరావు సహా వందలాది మంది సీనియర్ నాయకులు, ఉమ్మడి జిల్లాలో వివిధ హోదాల్లో పనిచేసిన దాదాపు 1500 మందికి పైగా మాజీ నాయకులు హాజరయ్యారు.

సైకిల్‌పై పార్లమెంటుకు టీడీపీ ఎంపీ..

హైదరాబాద్, నవంబర్ 25: ఆంధ్రప్రదేశ్ (రాష్ట్రానికి చెందిన టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఇవాళ (సోమవారం) సైకిల్‌పై పార్లమెంట్ కు వెళ్లారు. పసుపు రంగు సైకిల్ పై పసుపు రంగు అంగీ , తెల్ల దోవతి, తలకు తలపాగా ధరించి ఆయన పార్లమెంటుకు చేరుకున్నారు.

అయితే అప్పల నాయుడు ఆ విధంగా పార్లమెంట్ వెళ్లడం వెనుక ఒక బలమైన కారణం ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం పెరిగిపోతుంది. దట్టంగా పొగమంచు కమ్ముకుని ఉదయం తొమ్మిదింటి వరకు కూడా ఏమీ కనపడని దుస్థితి నెలకొని ఉంది. ఈ నేపథ్యంలో కాలుష్య నియంత్రణ కోసం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అప్పలనాయుడు గుర్తుచేశారు.

పార్లమెంటు సమావేశాల సందర్భంగా ప్రభుత్వానికి ఆ సందేశం చేరవేసేందుకు అప్పలనాయుడు అలా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ తమ వంతుగా బాధ్యత తీసుకోవాలని సూచించారు.

బీఆర్ఎస్ మహాధర్నాకు తరలివెళ్లిన బీఆర్ఎస్ నాయకులు

–జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే నరేందర్
–కేసీఆర్ ఆధ్వర్యంలో ఉద్యమ స్ఫూర్తిని రగిలిస్తాం

వరంగల్, నవంబర్ 25: మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో ఇవాళ మహబూబాబాద్ లో నిర్వహించే మహా ధర్నాకు భారీగా తరలివెళ్లారు. ధర్నాకు తరలివెళ్లే కాన్వాయ్ కు నన్నపనేని నరేందర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నరేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు, గిరిజనులు, దళితులు, ఆదివాసిలపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఇవాళ మహబూబాబాద్ లో ధర్నా చేపడుతున్నామన్నారు.

కేటీఆర్ అధ్యక్షతన తలపెట్టిన రైతు ధర్నా కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున కాన్వాయ్ లో తరలివెళ్లారు. అనంతరం నరేందర్ జెండా ఊపి కార్యకర్తల భారీ కాన్వాయ్ ను ప్రారంభించారు.

ఢిల్లి బాటలో హైదరాబాద్.. పడిపోయిన ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ !

హైదరాబాద్ నగరంలో పరిస్థితి చేయి దాటిపోతోందని వాతావరణ పరిశోధకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఢిల్లి మెట్రో నగరంలో అమలు చేస్తోన్న సరి, బేసి సంఖ్యల విధానాలను ఇక్కడ పాటించక తప్పదన్న వ్యాఖ్యలు బలంగా వినిపిస్తున్నాయి. పెరిగిపోయిన కాలుష్యంతో ఢిల్లిలో ఇప్పటికే పాఠశాలలకు సెలవులు ప్రకటించగా కొన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులను, సాఫ్ట్‌వేర్ ప్రతినిధులను ఇంటి నుంచి పని చేయాలని ఢిల్లి సర్కార్ ఆదేశించిన సంగతి తెలిసిందే.

కాగా హైదారాబాద్ నగరంలో ఆదివారం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఒక్కసారిగా పడిపోయిందని నిపుణులు చెబుతున్నారు.

కూకట్‌పల్లి, మూసాపేట్, బాలానగర్, నాంపల్లి, మెహదీపట్నంలో గాలి కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరిందని నివేదికలు పేర్కొన్నాయి.

ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 300 దాటిందని, ఇది ప్రమాదకర సూచనను తెలియజేస్తోందని ఈ రంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే తీవ్ర చలితో చిన్నారులు, వయోవృద్ధులు గడగడలాడుతుండగా తాజాగా కాలుష్యం పెరిగిపోవడంతో హైదారాబాద్‌లో నెలకొన్న వాతావరణం తీవ్ర ఇబ్బందులకు గురి చేసే ప్రమాదం ఉందని చెబుతున్నారు.

రోడ్డుపైనే లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఇరిగేషన్ అధికారి

పెద్దపల్లి, నవంబర్ 25:రూ. 20 వేల రూపాయల లంచం తీసుకుంటూ ఇరిగేషన్ ఏఈ ఏసీబీకి(ంఅః) పట్టుబడ్డారు. వివరాల్లోకి వెళ్తే..ఓ బిల్లు విషయంలో కాంట్రాక్టర్‌ను నుంచి ఏఈ సర్పంగరావు లంచం డిమాండ్ చేశారు. దీంతో చేసేదిలేక సదరు కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఏసీబీ అధికారుల సూచనల మేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రోడ్డుపైనే ఏఈకి కాంట్రాక్టర్ రూ.20 వేలు అందజేశారు. అక్కడే మాటు వేసిన ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసి పట్టుకున్నారు. అలాగే నీటిపారుదల శాఖ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

శ్రీ కొమఱ్ఱాజు వెంకట మోహనరావు, పద్మావతీదేవి గార్ల స్మారకంగా
విశాలాక్షి
సాహిత్య మాస పత్రిక
మినీ హాస్యకథల పోటీ
నిర్వహిస్తోంది
రూ. 15,000/-ల బహుమతులు
ఒక్కో కథకు రూ.1,000/- చొప్పున 15 కథలకు బహుమతులు
● మూసపోసిన, తిరగరాసిన కథలు కాకుండా అందరినీ ఆకట్టుకొనే నూతన ఒరవడిలో ఉండే కథలకు ప్రాధాన్యత
● డి.టి.పి. అయితే 2 పేజీలు, చేతివ్రాతలో 3 పేజీలు మించరాదు
మంచికథలకు నిడివి విషయంలో కాస్త వెసులుబాటు ఉంటుంది
● ఒకరు ఒక కథ మాత్రమే పంపాలి
● హామీపత్రం మీద మాత్రమే రచయితల పేర్లు, ఫోన్ నంబర్లు ఉండాలి - కథల మీద రచయితల పేర్లు ఉండరాదు - జిరాక్స్ ప్రతులను పంపరాదు
● ఈ-మెయిల్, వాట్సాప్‌లలో కథలు పంపితే స్వీకరించబడవు - పోస్ట్ లేదా కొరియర్ ద్వారానే పంపాలి
ఇతర దేశాల వారికి మాత్రమే ఈ-మెయిల్‌లో కథలు పంపేందుకు అనుమతి
● బహుమతి పొందిన, సాధారణ ప్రచురణకి స్వీకరించిన కథలు 'విశాలాక్షి' పత్రికలో ప్రచురించటం జరుగుతుంది
● బహుమతి ప్రదానం జనవరి / ఫిబ్రవరిలో జరిగే 'విశాలాక్షి వార్షికోత్సవ సభ' లో చిరుసత్కారంతో జరుగుతుంది
కథలు మాకు చేరవలసిన చివరి తేది: 15-12-2024
రచనలు పంపవలసిన చిరునామా
VISALAKSHI MASA PATHRIKA
D.No. 27-5-487, Padmavathi Nagar,
Balaji Nagar Ext,Nellore - 524002.
Cell : 9440529785

భవిష్యత్తు సినీ నిర్మాణ నిపుణుల ప్రయోగ వేదికగా ఇఫీ

న్యూఢిల్లీ, నవంబర్ 25:ఉరకలేసే యువోత్సాహం, ఉత్తేజం నింపే వాతావరణం, ఎప్పటికీ గుర్తుండిపోయేలా అలుపూ సొలుపూ లేకుండా ఆస్వాదించిన 48 గంటలు ? 55వ అంతర్జాతీయ చలనచిత్రోత్సవం (ఇఫీ)లో మాక్సినెజ్ ప్యాలెస్ వేదికగా జరిగిన క్రియేటివ్ మైండ్స్ ఆఫ్ టుమారో (సీఎంవోటీ) ముగింపు వేడుక విశేషాలివి.

దేశంలో సమర్థులైన ఔత్సాహిక సినీ రూపకర్తలను గుర్తించి ప్రోత్సహించే ప్రధాన వేదికగా సీఎంవోటీ అవతరించింది. ఈ ఏడాది 13 చిత్ర నిర్మాణ విభాగాల్లో 100 మంది యువ ప్రతిభావంతులు భాగస్వాములవడం విశేషం. గత ఎడిషన్లలో 10 నైపుణ్య విభాగాల్లో భాగస్వాములైన 75 మందితో పోలిస్తే ఈ ఏడాది గణనీయమైన పెరుగుదల నమోదైంది. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. దేశవ్యాప్తంగా 13 చలనచిత్ర సంబంధిత విభాగాల్లో తమ ప్రతిభను ప్రదర్శిస్తూ 1,070 ఎంట్రీలు వచ్చాయి.

48 గంటల్లో సినిమా రూపకల్పన నవాలు ఈ కార్యక్రమంలోని విశేషాంశం. ఇందులో పాల్గొనేవారిని 20 మంది సభ్యుల చొప్పున ఐదు బృందాలుగా విభజించారు. 'సాంకేతిక యుగంలో సంబంధాలు' అనే ఇతివృత్తంతో వారు లఘుచిత్రాలను రూపొందించారు. నవంబర్ 21 నుంచి 23 వరకు ఈ ఛాలెంజ్ జరిగింది. వంజివ్ చుట్టుపక్కల 4 కిలోమీటర్ల పరిధిలోని 12 ప్రదేశాలను ఇందుకోసం ఉపయోగించుకున్నారు. జట్టు సృజనాత్మకతను, ఉత్సాహాన్ని ఇది పరీక్షించింది.

"ఈ విజయం మా బృందం మొత్తానిదీ. మా చిత్రానికి స్క్రిప్టే నిజమైన హీరో. అది చదవగానే మనం కొంత ప్రత్యేకమని నాకనిపించింది. ఈ అసాధారణ బృందంతో పనిచేయడం మరచిపోలేని అనుభవం" అంటూ ఉత్తమ దర్శకత్వ పురస్కారం పొందిన శ్రీమతి అర్షలీ జోస్ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ యువ ప్రతిభావంతులకు గత సీఎంవోటీ బృందాలు దిశానిర్దేశం చేశాయి. చిదానంద నాయక్, అఖిల్ లోల్లికార్, సుబర్ణ దాష్, అక్షిత వోహ్రా, కృష్ణ దుసానేను సీఎంవోటీ చాంపియన్లుగా ఆహ్వానించారు.

ఛాలెంజ్ లో పాల్గొన్నవారిని ప్రశంసిస్తూ- "తీవ్రమైన ఒత్తిడిలోనూ 48 గంటల్లో ఇలాంటి ఉత్తమ చిత్రాలను రూపొందించడమే ఒక విజయం. ఇందులో పాల్గొన్న అందరూ విజేతలే" అని సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. "ఈ ఏడాది ఇఫీని గతంలోని సినీ దిగ్గజాలకూ, భవిష్యత్తుకు ప్రతినిధులైన దేశ యువతకూ అంకితం చేస్తున్నాం" అని ప్రత్యేకంగా పేర్కొన్నారు. సీఎంవోటీ, ఫిల్మ్ బజార్, రెడ్ కార్పెట్ వంటి కార్యక్రమాలు ఔత్సాహిక సినీ రూపకర్తలకు వారి కలలను సాకారం చేసుకునే అవకాశాన్ని అందిస్తాయన్నారు.

నటుడు అమిత్ సాద్ కూడా వేడుకకు హాజరయ్యారు. దేశవ్యాప్తంగా ఉన్న యువ చిత్రనిర్మాతలు, నటీనటులకు చిత్ర పరిశ్రమ అవకాశాలను నేరుగా అందించడంపై ఇఫీని ప్రశంసించారు. సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి నీరజా శేఖర్, ప్రసార శాఖ సంయుక్త కార్యదర్శి- ఎన్ఎఫ్ డీసీ ఎండీ పృథుల్ కుమార్, చలనచిత్ర విభాగం సంయుక్త కార్యదర్శి వృందా దేశాయ్, సమాచార-ప్రసార మంత్రిత్వ శాఖ మాజీ కార్యదర్శి అపూర్వ చంద్ర సహా పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రముఖ రచయిత, గ్రాండ్ జ్యూరీ సభ్యుడు సాక్రూట్ చక్రవర్తి కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

ప్రేక్షకులు ఉర్రూతలూగుతుండగా విజేతలనను ప్రకటించిన అనంతరం.. షాట్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు, సీఈవో కార్టర్ పిల్చర్ మాట్లాడుతూ "ఈ ఏడాది రూపొందించిన చిత్రాల నాణ్యత, విషయాంశాలు అద్భుతమైనవి, అత్యుత్తమమైనవి" అంటూ పోటీలో పాల్గొన్నవారిని ప్రశంసించారు.

యూకే కేంద్రంగా నడిచే షాట్స్ ఇంటర్నేషనల్ సహకారంతో నిర్వహించిన 48 గంటల్లో సినిమా రూపకల్పన ఛాలెంజ్.. యువ చిత్రనిర్మాతలకు సృజనాత్మకత, కథన నైపుణ్యాలు, అతి తక్కువ సమయంలో జట్టుతో కలిసి పనిచేయడంలో తమను తాము పరీక్షించుకునే విశిష్టమైన అవకాశాన్ని అందిస్తుంది. సీఎంవోటీలో ఈ సినిమాల ప్రీ-ప్రొడక్షన్, ప్రొడక్షన్, పోస్ట్ ప్రొడక్షన్ పనులన్నింటి బాధ్యతను కూడా షాట్స్ టీవీ తీసుకుంది.

ఈ ఏడాది సీఎంవోటీ.. యువ చిత్రనిర్మాతల అత్యుత్తమ ప్రతిభను చాటడం మాత్రమే కాకుండా, ఈ సినిమా రూపకర్తలకు ప్రయోగ కేంద్రంగా ఇఫీ స్థానాన్ని కూడా సుస్థిరం చేసింది.

అండమాన్ తీరంలో ఐదు టన్నుల డ్రగ్స్ స్వాధీనం.. కోస్ట్ గార్డ్ చరిత్రలో ఇదే అత్యధికం

న్యూఢిల్లీ, నవంబర్ 25:అండమాన్ తీరంలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. ఫిషింగ్ బోట్ నుంచి దాదాపు 5 టన్నుల డ్రగ్స్‌ను ఇండియన్ కోస్ట్ గార్డ్ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు.

కోస్ట్‌గార్డ్ చరిత్రలోనే అని రక్షణ అధికారులు తెలిపారు. 'అండమాన్ తీరంలో ఇండియన్ కోస్ట్ గార్డ్ సిబ్బంది భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకుంది. సుమారు 5 టన్నుల డ్రగ్స్‌ను పట్టుకుంది. ఇండియన్ కోస్ట్ గార్డ్ చరిత్రలోనే ఇంత భారీ మొత్తంలో మాదకద్రవ్యాలు పట్టుకోవడం ఇదే తొలిసారి' అని డిఫెన్స్ అధికారి ఒకరు తెలిపారు.

సాధారణ స్థాయిలోనే వాయు కాలుష్యం..

హైదరాబాద్, నవంబర్ 25:: హైదరాబాద్ ట్రైసిటీస్‌లో వాయు కాలుష్యం సాధారణ స్థాయిలోనే ఉందని, ప్రజలు ఆందోళన చెందాల్సినపనిలేదని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది.. సీజన్ లలో వాయి కాలుష్యంలో కొన్ని మార్పులు ఉంటాయని,ఇదే సహజమని ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 300కు చేరిందనే సోషల్ మీడియాలో ప్రచారాన్ని నమ్మవద్దని తెలిపింది. వాస్తవ వాయి కాలుష్యాన్ని తెలుసుకునేందుకు ౯ంఓఓఇఖీఖీ.ంఖఖ ని ,చూడాలని కోరింది.

ఈ వాయికాలష్యంపై ప్రజలలో ఏర్పడిన అపోహాలను తొలగించేందుకు ఒక ప్రకటనను కాలుష్య నియంత్రణ మండలి నేడు ఒక ప్రకటన విడుదల చేసింది..

హైదరాబాద్‌లో గాలి నాణ్యత క్షీణించడం లేదని, దీనిపై ఎవరూ ఆందోళన చెంద వద్దని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఒక ప్రకటనలో తెలిపింది. హైదరాబాద్‌తోపాటు పరిసర ప్రాంతాల్లో గాలి నాణ్యతను 14 ప్రదేశాల్లో నిరంతర పరిసర ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ స్టేషన్ల ద్వారా ఆటోమేటిక్ గా లెక్కిస్తున్నామని పేర్కొంది. మామ్యువల్‌గా 16 ప్రదేశాలలో వాయు నాణ్యత పర్యవేక్షిస్తున్నట్లు తెలిపింది. హైదరాబాద్ కి సంబంధించిన ఏక్యూఐ ని తెలుసుకోవడానికి, దాంతో బాటు, నిర్ణీత ధృవీకరణ తర్వాత ఇచ్చే ఏక్యూఐ పై సందేశాలకోసం సమీర్ (ఎస్ఏఎంఈఈఆర్) యాప్‌ని ఉపయోగించాలని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సూచించింది.

ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ నేషనల్ యాంబియంట్ ఎయిర్ క్వాలిటీ స్టాండర్డ్స్ ఆధారంగా గణించబడుతుంది, అయితే చాలా యాప్‌లు యూరప్, అమెరికా ఎయిర్ క్వాలిటీ స్టాండర్డ్స్ ఆధారంగా ఏక్యూఐ ని గణిస్తున్నాయి. అది మనకు పర్తించదు. ఇది అధిక ఏక్యూఐ ని సూచిస్తుందని గమనించవచ్చు.

ఏక్యూఐ పరిసర గాలిలో పర్యవేక్షించే 8 అంశాలలో 3 అత్యధిక కాలుష్య అంశాల సాంద్రతను ప్రతిబింబిస్తుంది. ఈ సూచిక పౌరులు అర్థం చేసుకోవడానికి ఎటువంటి యూనిట్లు లేని సంఖ్య మాత్రమే. ఈ సమాచారంతో గందరగోళం చెందకూడదు. గత 3 రోజులలో హైదరాబాద్ ఏక్యూఐ , అంటే నవంబర్ 22, 23 మరియు 24వ తేదీల్లో మధ్యస్థంగా ఉంది, ఈ ఏక్యూఐ వరుసగా 120, 123 మరియు 123గా ఉంది. హైదరాబాద్‌లోని వాయు నాణ్యత సూచిక సాధారణంగా మంచి నుండి మోడరేట్ అంటే ౧200 పరిధిలో ఉంటుంది. ఏక్యూఐ వర్షాకాలంలో బాగుంటుంది, శీతాకాలంలో మధ్యస్థంగా ఉంటుంది. రుతువుల్ని బట్టి మారుతుంది.

సీపీసీబీ యొక్క " సమీర్ (ఎస్ఏఎంఈఈఆర్) యాప్" అనేది ప్రభుత్వ అధికారిక యాప్, ఇది నగరాల ఏక్యూఐ తో బాటు నిరంతర పరిసర వాయు నాణ్యతా పర్యవేక్షణ స్టేషన్‌ల ఆధారంగా వ్యక్తిగత స్టేషన్‌లకు అందిస్తుంది.

గాలి నాణ్యతను మెరుగుపరిచే కార్యాచరణ ప్రణాళిక హైదరాబాద్‌లో అమలులో ఉంది, దీని కారణంగా పీఎం10 మరియు పీఎం2.5 సాంద్రతలు 2019 నుండి 2023 వరకు వరుసగా 97 నుండి 81 μg/m3,3, 40 నుండి 36 μg/m33కి తగ్గాయి. అందువల్ల, పౌరులు హైదరాబాద్ కి సంబంధించి AQI ని తెలుసుకోవడానికి, దాంతో బాటు, నిర్ణీత ధృవీకరణ తర్వాత ఇచ్చే ంఖీఏపై సందేశాలకోస +SAMEER యాప్‌ని ఉపయోగించాలని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సూచించింది.

గ్రీవెన్స్ 34 దరఖాస్తులు స్వీకరణ

-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్, నవంబర్ 25:సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫెరెన్స్ హాల్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్య ల పైన జిల్లా కలెక్టర్ కు వినతులను సమర్పించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రీవెన్స్ దరఖాస్తు లను పరిష్కరించడం లో వివిధ శాఖల అధికారులు బాధ్యత యుతంగా పని చేయాలన్నారు.గ్రీవెన్స్ దరఖాస్తులకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇస్తూ... సత్వర పరిష్కారం చూపి ప్రజలకు ఊరట కల్పించాలన్నారు ప్రతీ వారం వచ్చే వినతులను ... ఎప్పటికప్పుడు ఆయా దరఖాస్తులను ప్రాధాన్యత క్రమం లో పరిశీలించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు .క్షేత్ర స్థాయిలో ఆర్జిదారుల సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు ఈ నాటి ప్రజావాణి కార్యక్రమానికి 34 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని ధరణి- 16, పెన్షన్ -3, ఉపాధి కోసం- 2 ఇతర సమస్యలు - 13 దరఖాస్తులు ఉన్నాయి.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ ,జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని శైలజకు కన్నీటి నివాళి : హరీశ్‌రావు

హైదరాబాద్, నవంబర్ 25:సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ నిర్లక్ష్యానికి బలైపోయిన వాంకిడి గిరిజన గురుకుల విద్యార్థిని శైలజకు కన్నీటి నివాళి అర్పిస్తున్నట్లు మాజీ మంత్రి హరీశ్‌రావు ట్వీట్ చేశారు. మీ ప్రాణాలు బలి తీసుకున్న పాపం.. ఈ దుర్మార్గపు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతదన్నారు. 25 రోజులుగా నువ్వు వెంటిలేటర్ మీద అనుభవించిన నరకానికి ప్రభుత్వమే జవాబుదారీ అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

శైలజ తల్లిదండ్రులకు గుండె కోతను మిగిల్చిందు సీఎం రేవంత్ రెడ్డి. తోటి విద్యార్థులతో ఆడుతూ, పాడుతూ బడిలో పాఠాలు నేర్చుకోవాల్సిన ఆ చిన్నారి.. విషాహారం వల్ల కన్నుమూయటం కలిచి వేస్తున్నది. ప్రభుత్వ నిర్లక్ష్యం అభం, శుభం తెలియని గిరిజన బిడ్డకు శాపంగా మారింది. తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిల్చిందని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు.

వాంకిడి గురుకులంలో నాణ్యత లేని భోజనం పెట్టడం పాపం కాగా, అస్వస్థతకు గురైన విద్యార్థులకు సకాలంలో మెరుగైన చికిత్స అందించకపోవడం మరొక పాపం. అడుగడుగునా ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం విద్యార్థిని ప్రాణాల మీదకు తెచ్చింది. నిమ్స్ ఆసుపత్రిలో బిడ్డను పట్టుకొని అక్కడే ఉన్న ఆ తల్లిదండ్రులకు భరోసా ఇవ్వడంలోనూ కాంగ్రెస్ సర్కార్ పూర్తి వైఫల్యం చెందింది. చివరకు ఆ అమ్మాయి చావును కూడా దాచి పెట్టాలనే ఉద్దేశంతో, దొంగ చాటున మృతదేహాన్ని తరలిస్తుండడం సిగ్గుచేటు. గిరిజన విద్యార్థినీ కుటుంబానికి బాధ్యత వహించి రూ. 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

శ్రీశైల దేవస్థానంలో ఘనంగా కేదారగౌరీ వ్రతం

శ్రీశైలం, నవంబర్ 25: ప్రముఖ శ్రీశైల దేవస్థానంలో కార్తీక మాసం మూడో సోమవారం సందర్భంగా కేదారగౌరీ వత్రాలను నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని అక్కమహాదేవి అలంకార మండపంలో రెండు విడతల్లో వత్రాలు జరిగాయి. సామూహిక కేదారగౌరీ వ్రతాలకు చెంచులను సైతం దేవస్థానం ప్రత్యేకంగా ఆహ్వానించింది. స్థానిక చెంచులతో పాటు నంద్యాల జిల్లాలోని ఆత్మకూరు, కొత్తపల్లి, బండి ఆత్మకూరు, ఆళ్లగడ్డ, పల్నాడు జిల్లాలోని మాచర్ల, వెల్దుర్తి, దుర్గి, ప్రకాశం జిల్లాలోని చెంచులు హాజరయ్యారు. కార్యక్రమానికి చెంచులను ఎంపిక చేసే బాధ్యతను శ్రీశైలం దేవస్థానం స్థానిక గిరిజనాభివృద్ధి సంస్థకు అప్పగించింది. వ్రతాలకు హాజరైన భక్తులందరికీ పూజాద్రవ్యాలను దేవస్థానం సమకూర్చింది.వ్రత కార్యక్రమంలో పాల్గొనే భక్తుల కోసం వేర్వేరుగా కలశాలను ప్రతిష్టించారు. మొదట కార్యక్రమం నిర్విఘ్నంగా సాగాలని మహాగణపతి పూజ నిర్వహించారు. ఆ తర్వాత వేదికపై వేంచేపు చేసిన భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి అమ్మవార్లకు షోడశోపచార పూజలు చేసి.. వ్రతాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. అర్చకులు వ్రతకథను భక్తులకు వివరించారు. చివరకు మంత్రపుష్పంతో వ్రతం ముగిసింది. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలు, పూజలు, గాజులు, కంకణాలు అందజేశారు. అలాగే, దేవస్థానం ఆధ్వర్యంలో ప్రచురించిన అష్టోత్తర శతనామకదంబ పుస్తకం, ఉసిరి, బిల్వం మొక్కలు ప్రసాదంగా అందజేశారు. అనంతరం వ్రతంలో పాల్గొన్న భక్తులందరికీ మల్లికార్జునస్వామి, భ్రమరాంబ అమ్మవారి దర్శనం కల్పించారు. దర్శనానంతరం దేవస్థానం అన్నపూర్ణ భవనంలో భోజన వసతి కల్పించారు.

పార్లమెంటు శీతాకాల సమావేశాల సందర్భంగా ప్రధానమంత్రి ప్రారంభోపన్యాసం

న్యూఢిల్లీ, నవంబర్ 25:చల్లని ఆహ్లాదకర వాతావరణంలో పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమవుతున్నాయి... మనం 2024 సంవత్సరం చివరి అంకానికి చేరుకున్నాం.. కొత్త సంవత్సరాన్ని ఆహ్వానించేందుకు దేశం ఉత్సాహంగా ఎదురుచూస్తోంది.

మిత్రులారా, ఈ సమావేశాలు ఎంతో ప్రత్యేకమైనవి, రాజ్యాంగంతో మన ప్రయాణం 75 ఏళ్ళకు చేరుకోబోతోంది. భారత రాజ్యాంగం 75 వ ఏడాదిలోకి అడుగిడనుంది. మన ప్రజాస్వామ్యానికి ఇదొక మైలురాయి. ఈ సందర్భంగా, రేపటి నుంచీ పార్లమెంటు కాన్స్టిట్యూషన్ హాల్ లో ప్రారంభమయ్యే వేడుకల్లో మనమంతా పాలుపంచుకుందాం. రాజ్యాంగ రూపకల్పన చేస్తున్న సమయంలో మన రాజ్యాంగకర్తలు ప్రతి అంశాన్నీ కూలంకషంగా చర్చించిన ందువల్లే అత్యద్భుతమైన గ్రంథం తయారయ్యింది.

మన పార్లమెంటు సభ్యులు రాజ్యాంగ మూలస్థంభాల్లో కీలక భాగంగా ఉన్నారు. పార్లమెంటు చేపట్టే చర్చలు అర్థవంతంగా ఉండేందుకు వీలైనంత ఎక్కువ మంది ఈ ప్రక్రియలో పాలుపంచుకోవడం ఎంతో అవసరం. దురదృష్టవశాత్తూ, ప్రజలు తిరస్కరించిన కొందరు పదేపదే సభకు అంతరాయం కలిగించి. పార్లమెంటును నియంత్రించి రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తూ ఉంటారు. పార్లమెంటు కార్యకలాపాలకు విఘాతం కలిగించాలన్న వీరి లక్ష్యం దాదాపు నెరవేరకపోవడాన్ని మీరు గమనించే ఉంటారు. వీరి ఆకతాయి చర్యల్ని ప్రజలు గమనిస్తూనే ఉంటారు, సరైన సమయం వచ్చినప్పుడు ఇటువంటి వారికి తగిన బుద్ధి చెబుతారు.

అయితే ఇటువంటి అవాంఛనీయ ప్రవర్తన అన్ని పార్టీల నూతన ఎంపీల హక్కులకు ఇబ్బందులు సృష్టిస్తోంది. వినూత్న ఆలోచనలతో, నూతన ఉత్సాహంతో పార్లమెంటులోకి ప్రవేశించే ఈ కొత్త ఎంపీలకు మాట్లాడే అవకాశం లభించడం లేదు. కొత్త తరాలకు దిశానిర్దేశం చేయలసిన బాధ్యత పాత తరానిదే. అయితే 'పార్లమెంటుకు మీరు అనర్హులు..' అని 80-90 సార్లు ప్రజలు తిరస్కరించిన వారు, పార్లమెంటులో చర్చలకు అడ్డుపడుతూ, ప్రజాస్వామ్య విలువలను, ప్రజల ఆకాంక్షలను బేఖాతరు చేస్తున్నారు. ప్రజల ఆశయాల స్థాయికి చేరుకోలేని వీరిని అందుకే కాబోలు, ఎన్నికల వేళ ప్రజలు పక్కనపెడతారు.

మన సభ ప్రజాస్వామ్యానికి నిదర్శనం. 2024 పార్లమెంటు ఎన్నికల తరువాత, తమ తమ రాష్ట్రాల్లో తమ అభీష్టాన్ని వెల్లడించే అనేక అవకాశాలు ప్రజలకు లభించాయి. రాష్ట్రాల్లో వెలువడ్డ ఫలితాలు 2024 లోక్ సభ ఎన్నికల ఫలితాలను బలపరిచాయి. మద్దతు మరింత విస్తృతమై, ప్రజాస్వామ్య పద్ధతుల పట్ల విశ్వాసం మరింత పెరిగేందుకు దోహదపడింది. ప్రజల ఆశలూ ఆకాంక్షలనూ గౌరవించవలసిన గురుతర బాధ్యత మనమీద ఉంది. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన వారు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలి. ఈ విషయంలో వివక్షానికి నేను పలుమార్లు విజ్ఞప్తి చేశాను. సభ సజావుగా జరగాలని కోరుకునే కొంతమంది విపక్ష సభ్యులు ఎంతో బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తున్నారు. అయితే ప్రజలు తిరస్కరించిన వారు తమ పక్షం సభ్యుల గొంతులు వినబడకుండా అడ్డు తగులుతూ, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్నారు.

ఏ పార్టీకి చెందిన వారైనా సరే, కొత్త సభ్యులకు అవకాశాలు రావాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. దేశ పురోగతి కోసం తాజా ఆలోచనలు, విలక్షణమైన వ్యూహాలతో వీరు ముందుకొస్తున్నారు. ఈరోజున స్ఫూర్తి కోసం ప్రపంచం మనవైపు చూస్తోంది. ఇటువంటి సమయంలో, భారత్ కు ప్రపంచ దేశాల మధ్య గల గౌరవం, ఆకర్షణలని పెంపొందించవలసిన బాధ్యత, పార్లమెంటు సభ్యులమైన మనపై ఉంది. ప్రపంచ వేదికపై ఈనాడు భారత్ కు గల అవకాశాల వంటివి అరుదుగా లభిస్తాయి.

ప్రజాస్వామ్యం పట్ల మన పౌరులకు గల అంకితభావం, రాజ్యాంగం పట్ల నిబద్ధత, పార్లమెంటరీ పద్ధతుల పట్ల వారికి గల విశ్వాసాన్ని మన పార్లమెంటు ప్రతిబింబించాలి. వారి ప్రతినిధులుగా వారి ఆకాంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యత మనదే! ఇంతవరకూ పోగొట్టుకున్న సమయం గురించి పక్కనపెట్టి, ఇకపై సభ ముందున్న అంశాలను లోతుగా చర్చించి ఆ లోటును పూడ్చాలి. ఈ చర్చల ప్రతులను చదివిన భవిష్య తరాలు తప్పక స్ఫూర్తి పొందుతాయి. మన రాజ్యాంగం 75వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ఈ శుభ తరుణంలో ఈ సమావేశాలు ఫలవంతమై, రాజ్యాంగ గౌరవాన్ని ఇనుమడింపజేస్తాయని ఆశిస్తున్నాను. ఈ సమావేశాలు భారత్ ప్రతిష్ఠను మరింత పెంచి, నూతన సభ్యులకు, నూతన ఆలోచనలకు మరిన్ని అవకాశాలను కల్పించగలవని ఆశిస్తున్నాను. సమావేశాల్లో ఉత్సాహంగా పాల్గొనాలని మరోక్కవారు విజ్ఞప్తి చేస్తూ గౌరవనీయ పార్లమెంటు సభ్యులందరినీ ఈ సమావేశాలకు ఆహ్వానిస్తున్నాను. నమస్కారం!

పట్నం పిటిషన్ పై విచారణ పూర్తి - తీర్పు రిజర్వ్

హైదరాబాద్, నవంబర్ 25: లగచర్ల ఘటనలో అరెస్టై జైల్లో ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ ముగిసింది. హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. లగచర్ల దాడి ఘటనలో పోలీసులు వేర్వేరు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఒకే ఘటనపై వేర్వేరు కేసులు నమోదు చేయడాన్ని పట్నం నరేందర్ రెడ్డి హైకోర్టులో సవాల్ చేశారు. ఒకే సంఘటనపై వేర్వేరు కేసులు నమోదు చేయవద్దన్న సుప్రీంకోర్టు తీర్పులను పట్నం నరేందర్ రెడ్డి తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. మరోవైపు, ఈ కేసులకు సంబంధించిన వివరాలను ఏఏజీ కోర్టుకు వివరించారు. పోలీసులు వేర్వేరు కేసులు ఎందుకు నమోదు చేశారో తెలిపారు. ఈరోజు వాదనలు ముగియడంతో హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.

చిన్నారులను వారియర్స్‌గా తీర్చిదిద్దుతున్నారు

-కిమ్స్ పీడియాట్రిక్ వారియర్స్ డేలో మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 25:ఐనీయూ పరిస్థితుల నుంచి చిన్నారులను ఆరోగ్యవంతులుగా మెరుగైన వైద్యసేవలు అందించి పునర్జన్మను ప్రసాదించి వారియర్స్‌గా తీర్చిదిద్దుతున్న వైద్యులు సేవలు మరిచిపోలేనివని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

ఆదివారం రాత్రి గచ్చిబౌలి లోని సంధ్య కన్వెన్షన్ హాల్‌లో లిటిల్‌వన్స్ క్యూర్ ఫౌండేషన్ అధ్వర్యంలో కిమ్స్ కడల్స్, కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పటల్స్ సంయుక్తంగా నిర్వహించిన 'పీడియాట్రిక్ వారియర్స్ డే' కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నప్పుడు తల్లిదండ్రులు ఎంత క్షోభ అనుభవిస్తారో ఓ తండ్రిగా తనకు తెలుసన్నారు. అలాంటి ఆపద పరిస్థితుల నుంచి అనారోగ్య సమస్యల నుంచి విజయవంతంగా వైద్యసేవలందించి పిల్లలను తిరిగి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడంలో వైద్యుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.

కిమ్స్ వైద్యశాల సీఎండీ బొల్లినేని భాస్కరరావు మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన దాదాపు 700 మంది చిన్నారులను పీడియాట్రిక్ వారియర్స్‌గా టిల్‌వన్స్ ఫౌండేషన్ అధ్వర్యంలో కిమ్స్ వైద్యులు తీర్చిదిద్దారన్నారు.లిటిల్‌వన్స్ క్యూర్ ఫౌండేషన్ ట్రస్టీలు విద్యాభూషణ్, రాజేశ్వరరావు, కిమ్స్ హాస్పటల్ ప్రముఖులు బొల్లినేని అభినయ్, అద్విక్, లక్ష్మారెడ్డి, పీడియాట్రిక్ వైద్య ప్రముఖులు డాక్టర్ అపర్ణ, డాక్టర్ ఫరాక్ పాల్గొన్నారు.

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సాహిత్య అకాడమీ,
బహుళ త్రైమాసిక మహిళా పత్రిక సంయుక్త ఆధ్వర్యంలో
'బహుళ' 3వ వార్షిక పత్రిక (జ్వలిత), నాంపల్లి సుజాత 'కుదురు'
పుస్తకాలు ఆవిష్కరణ సభ

సభాధ్యక్షులు : డాక్టర్ తిరునగరి దేవకీదేవి, ప్రముఖ రచయిత్రి
ముఖ్య అతిథి : బి.ఎస్ రాములు, తత్వవేత్త
విశిష్ట అతిథి : డాక్టర్ నామోజు బాలాచార, కార్యదర్శి తెలంగాణ సాహిత్య అకాడమీ (బహుళ ఆవిష్కర్త)
గౌరవ అతిథులు: 1. యాకుబ్ - చైర్మన్ హైదరాబాద్ బుక్ ఫేర్
2. డాక్టర్ గోగు శ్యామల - కవి, రచయత (కుదురు ఆవిష్కర్త)
3. డాక్టర్ నాళేశ్వరం శంకరం - కవి, విమర్శకులు(బహుళ పరిచయ కర్త)
ఆత్మీయ అతిథులు : 1. కొండవీటి సత్యవతి - భూమిక సంపాదకులు.
2. మహా జబీన్ - ప్రముఖ కవయిత్రి
3. విమలక్క - అరుణోదయ సాంస్కృతిక సంస్థ
4. మానస ఎండ్లూరి - కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత
5. డాక్టర్ గీతాంజలి - ప్రముఖ రచయిత్రి, అనువాదకురాలు

'కుదురు' అంకిత స్వీకర్త : శ్రీమతి కేదారమ్మ
కుదురు పరిచయ కర్త : సి.హెచ్. ఉషారాణి
సమన్వయ కర్త : డాక్టర్ మరాజు దేవేంద్ర
వందన సమర్పణ : జ్వలిత

తేది :
28-11-2024, మధ్యాహ్నం 2గం॥కు
వేదిక :
రవీంద్రభారతి, మినీహాల్, హైదరాబాద్

అమ్మాయి కోసం తల పగలకొట్టుకున్న యువకుడు.. హాస్పిటల్‌లో చేర్పించిన పోలీసులు

వరంగల్, నవంబర్ 25: అమ్మాయి కోసం ఓ యువకుడు తల పగలకొట్టుకున్న సంఘటన వరంగల్‌జిల్లాలో కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే..వరంగల్ ఎంజీఎం చౌరస్తాలో ఓ యువకుడు ప్రేమించిన అమ్మాయి మోసం చేసిందని గోడకు కొట్టుకొని తల పగలకొట్టుకున్నాడు. ఎవరు చెప్పినా వినక పోవడంతో, అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పట్టుకొని కౌన్సిలింగ్ ఇచ్చారు. చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

చల్లని ఆహ్లాదకర వాతావరణంలో పార్లమెంటు శీతాకాల సమావేశాలు

న్యూఢిల్లీ, నవంబర్ 25:చల్లని ఆహ్లాదకర వాతావరణంలో పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమవుతున్నాయి... మనం 2024 సంవత్సరం చివరి అంకానికి చేరుకున్నాం.. కొత్త సంవత్సరాన్ని ఆహ్వానించేందుకు దేశం ఉత్సాహంగా ఎదురుచూస్తోంది.

ఈ సమావేశాలు ఎంతో ప్రత్యేకమైనవి, రాజ్యాంగంతో మన ప్రయాణం 75 ఏళ్ళకు చేరుకోబోతోంది. భారత రాజ్యాంగం 75 వ ఏడాదిలోకి అడుగిడనుంది. మన ప్రజాస్వామ్యానికి ఇదొక మైలురాయి. ఈ సందర్భంగా, రేపటి నుంచీ పార్లమెంటు కాన్స్టిట్యూషన్ హాల్ లో ప్రారంభమయ్యే వేడుకల్లో మనమంతా పాలుపంచుకుందాం. రాజ్యాంగ రూపకల్పన చేస్తున్న సమయంలో మన రాజ్యాంగకర్తలు ప్రతి అంశాన్నీ కూలంకషంగా చర్చించినందువల్లే అత్యద్భుతమైన గ్రంథం తయారయ్యింది.

మన పార్లమెంటు సభ్యులు రాజ్యాంగ మూలస్తంభాల్లో కీలక భాగంగా ఉన్నారు. పార్లమెంటు చేపట్టే చర్చలు అర్థవంతంగా ఉండేందుకు వీలైనంత ఎక్కువ మంది ఈ ప్రక్రియలో పాలుపంచుకోవడం ఎంతో అవసరం. దురదృష్టవశాత్తూ, ప్రజలు తిరస్కరించిన కొందరు పదేపదే సభకు అంతరాయం కలిగించి. పార్లమెంటును నియంత్రించి రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తూ ఉంటారు. పార్లమెంటు కార్యకలాపాలకు విఘాతం కలిగించాలన్న వీరి లక్ష్యం దాదాపు నెరవేరకపోవడాన్ని మీరు గమనించే ఉంటారు. వీరి ఆకతాయి చర్యల్ని ప్రజలు గమనిస్తూనే ఉంటారు, సరైన సమయం వచ్చినప్పుడు ఇటువంటి వారికి తగిన బుద్ధి చెబుతారు.

అయితే ఇటువంటి అవాంఛనీయ ప్రవర్తన అన్ని పార్టీల నూతన ఎంపీల హక్కులకు ఇబ్బందులు సృష్టిస్తోంది. వినూత్న ఆలోచనలతో, నూతన ఉత్సాహంతో పార్లమెంటులోకి ప్రవేశించే ఈ కొత్త ఎంపీలకు మాట్లాడే అవకాశం లభించడం లేదు. కొత్త తరాలకు దిశానిర్దేశం చేయలసిన బాధ్యత పాత తరానిదే. అయితే 'పార్లమెంటుకు మీరు అనర్హులు..' అని 80-90 సార్లు ప్రజలు తిరస్కరించిన వారు, పార్లమెంటులో చర్చలకు అడ్డు పడుతూ, ప్రజాస్వామ్య విలువలను, ప్రజల ఆకాంక్షలను బేఖాతరు చేస్తున్నారు. ప్రజల ఆశయాల స్థాయికి చేరుకోలేని వీరిని అందుకే కాబోలు, ఎన్నికల వేళ ప్రజలు పక్కనపెడతారు.

మన సభ ప్రజాస్వామ్యానికి నిదర్శనం. 2024 పార్లమెంటు ఎన్నికల తరువాత, తమ తమ రాష్ట్రాల్లో తమ అభీష్టాన్ని వెల్లడించే అనేక అవకాశాలు ప్రజలకు లభించాయి. రాష్ట్రాల్లో వెలువడ్డ ఫలితాలు 2024 లోక్ సభ ఎన్నికల ఫలితాలను బలపరిచాయి. మద్దతు మరింత విస్తృతమై, ప్రజాస్వామ్య పద్ధతుల పట్ల విశ్వాసం మరింత పెరిగేందుకు దోహదపడింది. ప్రజల ఆశలూ ఆకాంక్షలనూ గౌరవించవలసిన గురుతర బాధ్యత మనమీద ఉంది. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన వారు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలి. ఈ విషయంలో వివక్షానికి నేను పలుమార్లు విజ్ఞప్తి చేశాను. సభ సజావుగా జరగాలని కోరుకునే కొంతమంది విపక్ష సభ్యులు ఎంతో బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తున్నారు. అయితే ప్రజలు తిరస్కరించిన వారు తమ పక్షం సభ్యుల గొంతులు వినబడకుండా అడ్డు తగులుతూ, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్నారు.

ఏ పార్టీకి చెందిన వారైనా సరే, కొత్త సభ్యులకు అవకాశాలు రావాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. దేశ పురోగతి కోసం తాజా ఆలోచనలు, విలక్షణమైన వ్యూహాలతో వీరు ముందుకొస్తున్నారు. ఈరోజున స్ఫూర్తి కోసం ప్రపంచం మనవైపు చూస్తోంది. ఇటువంటి సమయంలో, భారత్ కు ప్రపంచ దేశాల మధ్య గల గౌరవం, ఆకర్షణలని పెంపొందించవలసిన బాధ్యత, పార్లమెంటు సభ్యులమైన మనపై ఉంది. ప్రపంచ వేదికపై ఈనాడు భారత్ కు గల అవకాశాల వంటివి అరుదుగా లభిస్తాయి.

ప్రజాస్వామ్యం పట్ల మన పౌరులకు గల అంకితభావం, రాజ్యాంగం పట్ల నిబద్ధత, పార్లమెంటరీ పద్ధతుల పట్ల వారికి గల విశ్వాసాన్ని మన పార్లమెంటు ప్రతిబింబించాలి. వారి ప్రతినిధులుగా వారి ఆకాంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యత మనదే! ఇంతవరకూ పోగొట్టుకున్న సమయం గురించి పక్కనపెట్టి, ఇకపై సభ ముందున్న అంశాలను లోతుగా చర్చించి ఆ లోటును పూడ్చాలి. ఈ చర్చల ప్రతులను చదివిన భవిష్య తరాలు తప్పక స్ఫూర్తి పొందుతాయి. మన రాజ్యాంగం 75వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ఈ శుభ తరుణంలో ఈ సమావేశాలు ఫలవంతమై, రాజ్యాంగ గౌరవాన్ని ఇనుమడింపజేస్తాయని ఆశిస్తున్నాను. ఈ సమావేశాలు భారత్ ప్రతిష్ఠను మరింత పెంచి, నూతన సభ్యులకు, నూతన ఆలోచనలకు మరిన్ని అవకాశాలను కల్పించగలవని ఆశిస్తున్నాను. సమావేశాల్లో ఉత్సాహంగా పాల్గొనాలని మరొక్కమారు విజ్ఞప్తి చేస్తూ గౌరవనీయ పార్లమెంటు సభ్యులందరినీ ఈ సమావేశాలకు ఆహ్వానిస్తున్నాను. నమస్కారం!

కరెంట్ బిల్లు రూ.86 లక్షలు.. షాకైన టైలర్

అహ్మదాబాద్, నవంబర్ 25: ఒక టైలర్‌కు ఏకంగా లక్షల్లో కరెంట్ బిల్లు వచ్చింది. రూ.86 లక్షలు వచ్చిన విద్యుత్ బిల్లు చూసి అతడు షాకయ్యాడు. ఆందోళన చెందిన అతడు వెంటనే సంబంధిత అధికారులను కలిశాడు. అయితే తప్పుడు మీటర్ రీడింగ్ వల్ల ఈ పొరపాటు జరిగినట్లు వారు గ్రహించారు. గుజరాత్‌లోని వల్సాద్‌లో ఈ సంఘటన జరిగింది. చోర్ గలి ప్రాంతానికి చెందిన అన్సారీ తన బంధువుతో కలిసి టైలరింగ్ షాపు నిర్వహిస్తున్నాడు. అతడికి సాధారణంగా రూ.2,000 లోపు కరెంట్ బిల్లు వచ్చేది.

కాగా, గత నెలలో విద్యుత్ వినియోగానికి గాను ఏకంగా రూ.86 లక్షల మేర పవర్ బిల్లు వచ్చింది. ఇది చూసి అన్సారీ షాక్ అయ్యాడు. ఆందోళన చెందిన అతడు స్థానిక విద్యుత్ కార్యాలయానికి వెళ్లి ఆ బిల్లు చూపించాడు.

మరోవైపు విద్యుత్ శాఖ సిబ్బంది అన్సారీ షాపును సందర్శించారు. అతడి కరెంట్ మీటర్‌ను చెక్ చేశారు. మీటర్ రీడింగ్ తీసుకున్న వ్యక్తి వినియోగించిన యూనిట్లకు 10 అంకెలు కలిపినట్లు తెలుసుకున్నారు. పొరపాటు జరిగినట్లు గ్రహించారు. రూ.1,540కు సవరించిన కరెంట్ బిల్లు అన్సారీకి ఇచ్చారు. దీంతో ఈ ఆందోళన నుంచి అతడు ఊరట చెందాడు. అయితే ఈ విషయం తెలుసుకున్న స్థానికులు రూ.86 లక్షల కరెంట్ బిల్లును ఫోటో తీసుకునేందుకు పోటీ పడ్డారు.

శీతాకాలం పార్లమెంట్ సమావేశాల్లో బిసి బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదం తెలుపాలి

-బిసి జాగృతి సేన ఉమ్మడి తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్

హైద్రాబాద్ నవంబర్ 25.(ఎక్స్ ప్రెస్ న్యూస్)ఎన్నికల ప్రచారంలో బిసి ల ఓట్లే లక్ష్యంగా నేను బిసినని ప్రచారం చేసుకునే ప్రధాని నరేంద్రబ్ మోడీ, 2018లో పార్లమెంటు సాక్షిగా దేశ జనాభా గణన లో బిసి కులాల గణన చేపడుతామన్న హామీని విస్మరిచారని బీసీ జాగృతి సేన ఉమ్మడి తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు బూర్గు గుపల్లి కృష్ణ యాదవ్ అన్నారు.సోమవారం బిసి భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో లో కేంద్ర ప్రభుత్వం బిసి ల ఓట్లే లక్ష్యంగా నేను బిసినని ప్రచారం చేసుకునే ప్రధాని నరేంద్రబ్ మోడీ, 2018లో పార్లమెంటు సాక్షిగా దేశ జనాభా గణన లో బిసి కులాల గణన చేపడుతామన్న హామీని విస్మరిచారని బీసీ జాగృతి సేన ఉమ్మడి తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు బూర్గు గుపల్లి కృష్ణ యాదవ్ అన్నారు.సోమవారం బిసి భవన్ లో మీడియా సమావేశం లో బిసి బిల్లు ప్రవేశపెట్టి చట్టసభలలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి.జనవరి నుండి ప్రారంభమయ్యే దేశ జనాభా గణనలో బిసి ల కులాల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ ఉద్యోగ నియమాకాల్లో క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తివేయాలని, బీసీ అట్రాసిటీ చట్టం ఏర్పాటు చేసి చట్టబద్ధత కల్పించాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించడానికి సంకల్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ల అమలను దేశవ్యాప్తంగా రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొరిగె మల్లేష్ యాదవ్, నిఖిల్, వెంకట్ రాములు, తదితరులు పాల్గొన్నారు

యాదవ వనసమారాధన కార్యక్రమంను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు

– డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



ఖమ్మం నవంబర్ 25: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం నాడు జరిగిన యాదవ కురుమ బంధువుల మన సమారాధన కార్యక్రమంలో భారీ ఎత్తున వేలాదిగా పాల్గొని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ గౌరవాధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ధన్యవాదములు తెలిపినారు. సోమవారం నాడు అఖిలభారత మహాసభ ఖమ్మం జిల్లా కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ...కేవలం మూడు రోజుల సమయంలోనే ఈ కార్యక్రమం నిర్ణయం తీసుకొని ఏర్పాట్లు చేయడం జరిగిందని, అయినా కూడా అఖిల భారత యాదవ మహాసభ పిలుపుమేరకు వేలాదిగా కుటుంబాలతో సహా పాల్గొనడం యాదవుల ఐక్యతకు నిదర్శనమని, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్ తో పాటు కొమురెల్లి మల్లన్న దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్ యాదవ్, గొర్ల యశ్వంత్ యాదవ్ తదితరులు పాల్గొని వారి ప్రసంగాలతో యాదవులకు, కురుమలకు రాజకీయ చైతన్యం కలగాలని, స్ఫూర్తినింపడం చాలా సంతోషదాయకమని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, మొరిమేకల కోటయ్య, పొదిలి సతీష్, బండారు ప్రభాకర్, పొదిలి ఆదినారాయణ, తెల్లబోయిన రమణ, చేతుల తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

భారీగా తగ్గిన బంగారం.. వెండి ధరలు..!

న్యూఢిల్లీ, నవంబర్ 25:దేశ రాజధానిలో బంగారం తులం ధర సోమవారం రూ.1000 క్షీణించి రూ.79,400లకు పడిపోయింది. 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.1000 తగ్గి రూ.79,000లకు చేరుకుంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1600 పతనమై రూ.91,700 వద్ద స్థిరపడింది. శుక్రవారం తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.80,400 వద్ద ముగిసింది. కిలో వెండి ధర రూ.93,300 పలికింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో డిసెంబర్ డెలివరీ బంగారం తులం ధర రూ.1071 తగ్గి రూ.76,545లకు చేరుకున్నది. కిలో వెండి ధర డిసెంబర్ డెలివరీ ధర రూ.1,468 పతనమైన రూ.89,300 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 40.80 డాలర్లు పతనమై 2696.40 డాలర్లకు చేరుకున్నది. ఔన్స్ వెండి ధర 1.7 శాతం తగ్గి 31.24 డాలర్లు పలికింది.

రోడ్డు ప్రమాదాల వల్ల తమ ప్రాణాలే కాకుండా ఎదుటి వారి ప్రాణాలకు కారకులవుతున్నారు: ట్రాఫిక్ ఏసీపీ

ఖమ్మం నవంబర్ 25: (నేటినిజం ప్రతినిధి): సెల్ ఫోన్ డ్రైవింగ్ ద్వారా తమ విలువైన ప్రాణాలు కోల్పోవడమే కాకుండా ఎదుటి వారి ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు అన్నారు. నగరంలో నిర్వహించిన సోమవారం నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తూ వాహనాలు నడుపుతూ పట్టుబడిన 45 వాహనదారులకు జరిమానా విధించిన ట్రాఫిక్ పోలీసులు ఆనంతరం వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ...నగరంలో సెల్‌ఫోన్ డ్రైవింగ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తరహాలోనే సెల్‌ఫోన్ డ్రైవింగ్ ప్రమాదకరమని హెచ్చరిస్తున్నా వాహనదారులు సిరియస్ గా తీసుకోవడం లేదని అన్నారు. వాహనం నడుపుతూ ఫోన్ మాట్లాడటం, చాటింగ్ చేయడం, ఒకే చేత్తో డ్రైవింగ్ చేస్తూ అకస్మాత్తుగా స్పీడ్ బ్రేకర్లు, ఎదురుగా ఏదైనా వస్తే వాహనం మీద నియంత్రణ కోల్పోయి అదుపు తప్పి ప్రమాదాలు బారీన పడుతూ..ఎంతోమంది ప్రాణాలూ పోగొట్టుకుంటున్నారని అన్నారు.

అజాగ్రత్తగా ఉంటే ప్రాణం పోతుందని తెలిసినా నిర్లక్ష్యంగా వ్యవహరించడం, వాహనం ఎటువైపు వెళ్తుందనే ధ్యాస లేకపోవడంతో పాటు వెనుక నుంచి వచ్చేవారికి ఇబ్బంది కలుగుతుందన్న ఆలోచనా కూడా ఉండదని అన్నారు.

కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు ,ఆర్ఐ.సాంబశివరావు, ఎస్సైలు రవి, సాగర్, వెంకన్న, రాము పాల్గొన్నారు.

ఖమ్మం నియోజకవర్గంలో దయాకర్ రెడ్డి పర్యటన



ఖమ్మం నవంబర్ 25: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఖమ్మం నియోజకవర్గంలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మంత్రి పొంగులేటి వీఏ రాఘవరావు తండ్రి రంగారావు దశదిన కర్మ గోపాలపురంలో జరగ్గా ఆ కార్యక్రమానికి హాజరయ్యారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నగరంలోని కొత్తగూడెంలో జరిగిన ఓ వివాహ వేడుకకు, గొల్లగూడెం రోడ్డులో జరిగిన అన్నప్రాసన కార్యక్రమానికి, బృందావనం గార్డెన్ లో జరిగిన ఓ పుట్టిన రోజు వేడుకలో దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. వారిని ఆశీర్వదించారు.

నిజామాబాద్ జిల్లాలో విషాదం.. ఏడాదిన్నర కూతురుతో కలిసి చెరువులో దూకిన తండ్రి

నిజామాబాద్, నవంబర్ 25:నిజామాబాద్‌జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. తండ్రి, కూతురు చెరువులో దూక ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ విషాదకర సంఘటన నిజామాబాద్ శివారులో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్‌లోని ఇంద్రాపూర్‌కు చెందిన రఘుపతి ఏడాదిన్నర కూతురు నేహ బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్నది. కూతురు అనారోగ్యంతో మనస్తాపం చెందిన రఘుపతి నిజామాబాద్ శివారులోని న్యాల్కల్ మాసాని చెరువులో కూతురితో కలిసి చెరువులో దూకాడు.

గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గజ ఈతగాళ్ల సహకారంతో సహాయక చర్యలు ముమ్మరం చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

నారాయణపేట జిల్లాలో పింఛన్ కోసం రోడ్డెక్కిన వృద్ధులు

హైదరాబాద్, నవంబర్ 25: పింఛన్ కోసం వృద్ధులు నిత్యం ఏదో ఒకచోట రోడ్డెక్కుతున్నారు. నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో సోమవారం పింఛన్ డబ్బులు (ఖవనిబతినీని) వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ రోడ్డెక్కారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ సర్కారు హయాంలో నెలనెలా సక్రమంగా పింఛన్ ఇచ్చేవారన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పడిగాపులు కాయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

18 నుంచి 20వ తేదీలోగా పోస్టాఫీస్‌లో డబ్బులు ఇచ్చేవారని, ఈ నెల 25వ తేదీ వచ్చినా ఇంకా డబ్బులు ఇవ్వలేదని మండిపడ్డారు. పోలీసులు వృద్ధుల వద్దకు చేరుకొని రెండ్రోజుల్లో పింఛన్ ఇచ్చేలా చూస్తామని హామీ ఇవ్వడంతో శాంతించారు. అలాగే నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం ముక్కిడిగుండం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వృద్ధులు నిరసన వ్యక్తం చేశారు.

తొలి రెండున్నర సంవత్సరాలు మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్

న్యూ ఢిల్లీ నవంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్),బిజెపి నాయకుడు దేవేంద్ర ఫడ్నవీస్ తొలి రెండున్నర సంవత్సరాలు మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఆయన ఈ పదవి చేపట్టడం మూడో సారి. ఈ వార్తను ఆర్ఎస్ఎస్ వర్గాలు వెల్లడించాయి. ఫడ్నవీస్ తర్వాత రెండున్నర సంవత్సరాలు ఏక్ నాథ్ షిండే ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడతారు. ఈ విషయాన్ని 'దైనిక్ భాస్కర్' తెలిపింది.

7వ జేసీబీ ప్రైజ్ ఫర్ లిటరేచర్ గెలుపొందినఉపమన్యు ఛటర్జీ రచన 'లోరెంజో సెర్చెస్ ఫర్ ది మీనింగ్ ఆఫ్ లైఫ్'

హైదరాబాద్, నవంబర్ 25:: స్పీకింగ్ టైగర్ బుక్స్ ప్రచురించిన ఉపమన్యు ఛటర్జీ రచించిన 'లోరెంజో సెర్చెస్ ఫర్ ది మీనింగ్ ఆఫ్ లైఫ్' అనే పుస్తకం జేసీబీ ప్రైజ్ ఫర్ లిటరేచర్ 2024 విజేతగా ప్రకటించబడింది. రూ.25 లక్షల బహుమతిని పొందింది. జేసీబీ ఇండియా ప్రధాన కార్యాలయమైన బల్లబ్‌గఢ్‌లో ఈ కార్యక్ర మం జరిగింది.

'మిర్రర్ మెల్టింగ్' పేరుతో దిల్లీ కళాకారుల ద్వయం తుక్రాల్, టాగ్రా రూపొందించిన శిల్పంతో కూడిన ప్రఖ్యాత ట్రోఫీని ఉపమన్యు ఛటర్జీకి బహుకరించారు.

జేసీబీ చైర్మన్ లార్డ్ బామ్‌ఫోర్డ్ తరపున జేసీబీ ఇండియా సీఈవో డ ఎండీ దీపక్ శెట్టి ఈ ప్రతిష్టాత్మక అవార్డు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ దీపక్ శెట్టి మాట్లాడుతూ, "భారతీయ సాహిత్యం యొక్క భారతీయత ను వేడుక చేసుకునేందుకు లార్డ్ బామ్‌ఫోర్డ్ జేసీబీ ప్రైజ్ ఫర్ లిటరేచర్ ను రూపొందించారు. సంవత్సరా లుగా ఈ అవార్డు చాలా పరిశీలనాత్మక మైన రచనలకు ఇవ్వబడింది. ఈ సంవత్సరం కూడా అందుకు భిన్నంగా ఏమీ లేదు. మొత్తం జేసీబీ కుటుంబం తరపున ఉపమన్యు ఛటర్జీ రచన 'లోరెంజో సెర్చెస్ ఫర్ ది మీనింగ్ ఆఫ్ లైఫ్' కు అభినందనలు" అని అన్నారు. "ప్రాంతీయ భాషల్లోని సమకాలీన భారతీయ సాహిత్యం పాఠకులకు అందించాల్సినవి చాలా ఉన్నాయి.

అధి క నాణ్యత అనువాదాలకు మద్దతు ఇవ్వడంలో, ప్రచారం చేయడంలో ప్రచురణకర్తలు కీలక పాత్ర పోషిస్తారు, తద్వారా ఈ రచనలు పాత, యువ పాఠకులకు వారి ప్రాధాన్యతలకు సరిపోయే వేదికల ద్వారా అందుబాటు లో ఉంటాయి.

సాహిత్యం రాయడం, చదవడం రెండింటిలో భారతదేశం అభివృద్ధి చెందుతున్న విధానం, ముందు ముందు మరెన్నో ఉత్తేజకరమైన పఠన అనుభవాలను వాగ్దానం చేస్తోంది" అని శెట్టి తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో వేగం పెంచాలి

మెదక్, నవంబర్ 25: హౌసింగ్ సెక్రెటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్ఇందిరమ్మ ఇండ్ల సర్వే పైలెట్ ప్రాజెక్టు ను పరిశీలించిన హౌసింగ్ సెక్రెటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్ సోమవారం హవేలీ ఘన్పూర్ మండలం లింగసాన్ పల్లి గ్రామంలో,నర్సాపూర్ పట్టణంలోని 5వ వార్డులో ఇందిరమ్మండ్ల సర్వే తీరును కలెక్టర్ రాహుల్ రాజ్ తో హౌసింగ్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా హౌసింగ్ సెక్రెటరీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మక ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో వేగం పెంచాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో తెలంగాణ రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు కింద మెదక్ జిల్లా లోని హవేలీ ఘన్పూర్ మండలం లింగ్ సాన్ పల్లి , నర్సాపూర్ పట్టణంలోని 5 వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సర్వే తీరును అడిగి తెలుసుకున్నారు.లింగ్ సాన్ పల్లి గ్రామం, నర్సాపూర్ మున్సిపాలిటీలో వార్డ్ నెంబర్-05 లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగం పెంచాలని,తెలంగాణలో ఇండ్లు లేని నిరుపేదలకు తొలిదశలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఈపీఆర్ నరసింహులు , ఎంపీడీవో రవీశ్వర్ గౌడ్, తాహాసిల్దార్ సింధూ రేణుక సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆరంభ పోరులో రికార్డులో మోత !

ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని భారత జట్టు ఘనంగా ఆరంభించింది. ఆల్‌రౌండ్ షోతో కంగారూలను కంగారు పెట్టింది.. 295 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ రేసులో నిలవాలంటే తప్పక గెలవాల్సిన సిరీస్‌లో దుమ్ము రేపింది.

ఈ టెస్టులో భారత జట్టు 295 పరుగుల తేడాతో విజయం సాధించి.. టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఆస్ట్రేలియాపై అత్యధిక పరుగుల తేడాతో గెలిచిన జట్టుగా నిలిచింది. ఈ క్రమంలో ఐదు టెస్టుల సిరీస్‌లో 1-0 ఆధిక్యంతో ముందంజలో ఉంది.

పెర్త్‌లో కోహ్లీ సెంచరీ.. ప్రపంచంలోనే ఫస్ట్ క్రికెటర్ గా

రెండో ఇన్నింగ్స్ లో సెంచరీ సాధించిన విరాట్ కోహ్లీ? ఆస్ట్రేలియా గడ్డపై అత్యధిక సెంచరీలు (7) సాధించిన భారత ఆటగాడిగా కోహ్లి రికార్డు సాధించాడు. ఇక ఆస్ట్రేలియాలో అత్యధిక టెన్త్ సెంచరీలు సాధించిన ఇండియన్ బ్యాటర్స్ లిస్టులో కోహ్లీ ఫస్ట్ ప్లేస్‌కి చేరుకున్నాడు.

అంతేకాక టెస్టుల్లో విరాట్‌కి ఇది 30వ సెంచరీ కాగా? అంతర్జాతీయంగా మొత్తం 81వ శతకం. ఇక ఆస్ట్రేలియాలో ఓవరాల్‌గా ఇది 10వ సెంచరీ.. దీంతో ఆస్ట్రేలియాలో మూడు అంతర్జాతీయ ఫార్మాట్లలో కలిపి 10 సెంచరీలు సాధించిన మొదటి క్రికెటర్‌గా విరాట్ నిలిచాడు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.